TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 88 | బుధవారం, ఏప్రిల్ 22, 2026, | పేజీలు - 08 వెల : 4/-

### రహస్యంగా బీజేపీ, ఆరెస్సెస్ నేతలను కలవడం
## రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య..

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను ఖండించిన హరీష్ రావు.. రహస్యంగా భేటీలు కావడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడ్డారు. అక్రమ కేసుల నుంచి బయటపడేందుకే తాను ఢిల్లీ వెళ్లినట్లు తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి రహస్యంగా బీజేపీ, ఆరెస్సెస్ నేతలను కలిశారని హరీష్ రావు సంచలన ఆరోపణలకు తెరతీశారు.ఏడాది తర్వాత బయటికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన వేళ.. ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు.. హుటాహుటిన ఢిల్లీకి వెళ్లడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై నస్తూర్‌పల్లి సభలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పు నేపథ్యంలో.. బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుని లాబీయింగ్ చేసేందుకే హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఢిల్లీలో స్పందించిన హరీష్ రావు ..



ంవంత్ రెడ్డిపై మండిపడ్డారు.రేవంత్ రెడ్డికి అక్కసు, కడుపుమంట తప్ప మరేమీ లేవని హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. తాను ఢిల్లీలో పర్యటించడంపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను హరీష్ రావు ఖండించారు. తన ఢిల్లీ టూర్‌పై వచ్చిన లీకులను హరీష్ రావు తీవ్రంగా కొట్టిపారేశారు. తన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యాలు లేవని మండిపడ్డారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుకు సంబంధించి.. న్యాయ నిపుణులతో చర్చించేందుకే తాను ఢిల్లీకి వచ్చినట్లు తేల్చి చెప్పారు.తాను అందరూ చూస్తుండగానే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కినట్లు స్పష్టం చేశారు. అంతే తప్ప దొంగచాటుగా వెళ్లలేదని తెలిపారు. ఇక బుధవారం రోజున సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణలో ఉందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ ఇంప్లీడ్ అయిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేశారు.రహస్య భేటీలు కావడం తనకు అలవాటు లేదని రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఎదురుదాడి చేశారు. రాత్రి రాహుల్ గాంధీని కలిసిన రేవంత్ రెడ్డి.. తెల్లవారుజామునే కేంద్ర మంత్రులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను కలిశారని గుర్తు చేశారు. ఇలా రహస్య భేటీలు చేయడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. తన పర్యటనలపై పనిలేని వారే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని హరీష్ రావు ఆరోపించారు.ఇక జగిత్యాల, నస్తుర్‌పల్లిలో మాజీ సీఎం, సీఎం సభలపై స్పందించిన హరీష్ రావు.. కేసీఆర్ మాట్లాడే సమయానికే మాట్లాడడం వల్ల రేవంత్ రెడ్డి స్థాయి ఏంటో ప్రజలకు అర్థమైందని ఎద్దేవా చేశారు.

### మోదీపై.. ఖర్గే 'ఉగ్రవాది' వ్యాఖ్యలు
## దురదృష్టకరం

**: కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది (టెర్రరిస్ట్) అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు.

### భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు
## కొత్త దిశ సాకారం

**: మంత్రి పొంగులేటి**



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 21 :** భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ ప్రశ్నిస్తేనే రైతుబంధు వేస్తావా..
### పెట్టుబడి సాయంపై రేవంత్‌ను నిలదీసిన హరీశ్‌రావు

**హైదరాబాద్ :** రైతు భరోసా డబ్బులు ఇంకెన్ని రోజులు వేస్తావని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. పంట వేసేటప్పుడు ఇచ్చే రైతుబ ంధు.. పంటలు కోసే సమయానికి కూడా ఇవ్వడం లేదని మం డిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే రైతు భరోసా వేస్తా అన్నావ్ కదా.. ఏమైందని నిలదీశారు.తెలంగాణ సమాచారం మొన్న సిద్దిపేట వస్తే నిలదీస్తారని సగం రైతుబంధు వేశారని హరీశ్‌రావు తెలి పారు. ఇప్పుడు కేసీఆర్ వస్తుందని మరో సగం రైతుబంధు వేసి ఒదని పేథ?క్నారు. కేసీఆర్ ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పోరాడితే తప్ప రైతుబంధు వేయరా అని నిలదీశారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే రైతుబంధు వేస్తామని చెప్పిండని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు రూ.2వేల కోట్లు మాత్రమే వేసిండని తెలిపారు. ఇంకా 4వేల కోట్ల రైతుబంధు వేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆరు నెలలైనా



రైతుబంధు పూర్తిస్థాయిలో పడలేదని చెప్పారు. కేవలం మాటలు చెబుతూ రైతు భరోసా డ్రామా ఆడావని మండిపడ్డారు. మిగతా రైతు భరోసా ఎప్పుడిస్తావని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టులకు డబ్బులు ఉంటాయి కానీ రైతులకు ఉండవా అని నిలదీశారు.కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు థ్యాంక్స్ చెప్పారు. మొన్నటిదాకా కాళేశ్వరం కుప్పకూలింది.. కూలేశ్వరం అయ్యిందని అన్నాడని గుర్తుచేశారు. నిన్ననేమో రెండు పిల్లర్లు కుంగాయని అన్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో సూపర్ కరవు రాబోతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని అన్నారు. అప్పుడే రేవంత్ రెడ్డికి సోయి వచ్చిందని అన్నారు. ఎల్‌నినో వస్తుందని ఇప్పుడు రేవంత్ రెడ్డి పరిగెత్తుకెళ్లిండని అన్నారు. కాళేశ్వరం మల్టీ పర్పస్ ప్రాజెక్టు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాళేశ్వరంతో కోట్ల మందికి తాగునీరు ఇచ్చామని తెలిపారు.కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజి మాత్రమే కాదని హరీశ్‌రావు తెలిపారు. 240 టీఎంసీల నీటిని వాడుకునే ప్రాజెక్టు కాళేశ్వరమని వివరించారు. రెండు పిల్లర్స్ కుంగితే ఎంత హడావిడి చేశారని మండిపడ్డారు. మూసీకి నీళ్లు తీసుకొస్తామని మల్లన్నసాగర్ దగ్గర కొబ్బరికాయ కొట్టింది కాళేశ్వరమే కదా అని అడిగారు.

## బెంగాల్లో ఓటర్ల తీర్పు క్లియర్
### సీట్లతో సహా తేల్చేసిన సట్టా బజార్..

**పశ్చిమ బెంగాల్ :**పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్, విపక్ష బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నెలకొంది. దీంతో పలు సర్వే సంస్థలు జనం నాడిని పసిగట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో మెజార్టీ సర్వే సంస్థలు అధికార తృణమూల్ కాంగ్రెస్ మరోసారి అవకాశం దగ్గబోతోందని తేల్చాయి. ఈ నేపథ్యంలో సట్టా బజార్ కూడా తన అంచనాలను వెల్లడించింది.సట్టా బజార్ అంచనాల ప్రకారం బెంగాల్లో టీఎంసీ, బీజేపీ మధ్య అనుకున్న దానికి మించి గట్టి పోటీ నెలకొంది. ఇందులో



టీఎంసీకి 158-161 సీట్లు, బీజేపీకి 127-130 సీట్లు, ఐఎన్‌సీకి 4-6 సీట్లు వస్తాయని అంచనా వేసింది.. ఇది మార్కెట్లో అత్యంత బలమైన అంచనాగా భావిస్తుంటారు. ఈ లెక్కన టీఎంసీ సాధారణ మెజారిటీని దాటుతుంది, కానీ అతి కష్టం మీద. అదే సమయంలో, రాష్ట్రంలో బీజేపీ తన చరిత్రలోనే అత్యంత బలమైన ప్రదర్శనను కనబరుస్తుందని అంచనా. బీజేపీ గరిష్ట అంచనాకు, టీఎంసీ కనిష్ట అంచనాకు మధ్య అంతరం కేవలం 28 సీట్లే ఉండటం, తుది ఫలితంపై నెలకొన్న తీవ్రమైన అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది.పశ్చిమబెంగాల్లో ఈసారి తృణమూల్ కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతకు ఎన్నికలపై పడుతోంది.

### ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి
## కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు.ఉద్యోగులుగా మీరు.. ప్రభుత్వంగా తాము కలిసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అధికారుల కమిటీకి ఉద్యోగుల సమస్యలు సూచించారు.

## ఇరాన్ చర్చల్లో నేరుగా ట్రంప్?



**అమెరికా :**అమెరికా-ఇరాన్ చర్చలపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ డొనాల్డ్ ట్రంప్ కీలక అడుగు వేయబోతున్నారు. గతంలో పాకి స్తాన్ వేదికగా జరిగిన చర్చలకు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందాన్ని పంపిన ట్రంప్.. ఈసారి మాత్రం తానే నేరుగా వెళ్లేం దుకు సిద్ధమవుతున్నారు. కుద ́కపోతే మాత్రం కనీసం వర్చువల్ గా అయినా హాజరయ్యేందుకు ట్రంప్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.రేపటితో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ముగియబోతోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ లో జరిగే రెండో దశ చర్చలకు ఇరు వర్గాలు హాజరు కావాల్సి ఉంది. అయితే ఓవైపు చర్చలకు సిద్ధమవుతూ మరోవైపు ఇరాన్ పై ట్రంప్ బెదిరింపులకు దిగడం చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తోంది. దీంతో బెదిరింపుల మధ్య చర్చలకు రాలేమని ఇరాన్ తేల్చిచెప్పేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాను హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.తాజాగా హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా ఇరాన్ జెండా ఉన్న నౌకను స్వాధీనం చేసుకున్న తర్వాత, చర్చలకు హాజరుకాబోమని టెహ్రాన్ హెచ్చరించినప్పటికీ, పాకిస్తాన్‌లో ఇరాన్‌తో శాంతి చర్చలు ముందుకు సాగుతాయని అమెరికా విశ్వాసం వ్యక్తం చేసింది. చమురు ధరలు మరింత పెరగకుండా, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులను నివారించే ఒప్పందాన్ని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ ఇరాన్‌కు అణ్వాయుధాన్ని అభివృద్ధి చేసే సాధనాలు ఉండకూడదని ఆయన పట్టుబడుతున్నారు. దీంతో చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది.

## మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధుల కీలక భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు (మంగళవారం) సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ--నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, క్లైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు.

'తెలంగాణ--నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.



## మణుగూరులో రెడ్డి కళ్యాణమండపం శంకుస్థాపనహాజరుకానున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..రెడ్డి సమాఖ్య అధ్యక్షులు వాసిరెడ్డి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**నమస్తే భారత్:** భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) మణుగూరు: రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో రెడ్డీస్ కళ్యాణ మండపం నిర్మించినట్లు మణుగూరు రెడ్డి సంక్షేమ సమైక్య అధ్యక్షులు వాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు వారి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్న రెడ్డీస్ కళ్యాణమండపం కార్యక్రమాన్ని 23న గురువారం శంకుస్థాపన చేయుచున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర రెడ్డి సంఘం అడహాక్ కమిటీ చైర్మన్ బద్దరి వెంకటేశ్వర రెడ్డి, మణుగూరు డి ఎస్పి వంగ రవీంద్రారెడ్డి, రాష్ట్ర రెడ్డి సంఘం కమిటీ సలహాదారు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.

# మళ్లీ 'నిమ్జ్'లో పనులు అడ్డుకున్న గిరిజనులు



- తండాకు కేటాయిస్తామన్న(భూమి) స్థలాన్ని చూపిన తర్వాతే పనులు చేపట్టాలి
- అధికారుల హామీతో శాంతించిన తండావాసులు
- పోలీసు బందోబస్తు మధ్య యథావిధిగా అభివృద్ధి పనులు

**జహీరాబాద్, ఏప్రిల్ 21:** నిమ్జ్ ప్రాజెక్టులో భూములను కోల్పోతున్న బాధిత రైతులు, తండావాసులకు అధికారులు కేటాయిస్తామన్న (భూమి) స్థలాన్ని చూపిన తర్వాతే భూములు స్వాధీనం చేసుకుని ఇతర పనులు చేపట్టాలని సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం ముంగి గిరిజన తండావాసులు స్పష్టం చేశారు. మంగళవారం సంబంధిత అధికారులు, ఎస్ఆర్ఆర్ డెవలపర్స్ అధికారులు, సిబ్బంది తండాకు చేరుకున్నారు. భూములు స్వాధీనం చేసుకునేందుకు కడీలు పాతి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు పనులు చేపడుతుండగా తండాకు చెందిన బాధిత రైతులు, తండావాసులు అడ్డుకున్నారు.నిమ్జ్ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములు కోల్పోవడంతో తండావాసుల కోసం కేటాయిస్తామన్న దాదాపు 30 ఎకరాలకు పైగానే స్థలాలు చూపిన తర్వాతే పనులు చేపట్టాలని, అప్పటి వరకు తండా పరిసరాల్లో ఎలాంటి పనులు చేపట్టరాదన్నారు. తండాపరిసరాల్లోని తమ భూములు స్వాధీనం చేసుకుని, కడీలు పాతి, ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే ఎలా రాకపోకలు సాగించాలంటూ సంబంధిత అధికారులను నిలదీశారు. తండాకు కేటాయిస్తామన్న స్థలాన్ని లిఖిత పూర్వకంగా చూపించే వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని తండావాసులు అడ్డుకున్నారు.

ఈ విషయం తెలుసుకున్న వెంటనే మండల తహసీల్దార్ ప్రభులు, ఆర్ఐ శ్యామ్‌రావు, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్సై దోమ సుజీత్ సిబ్బందితో తండాకు చేరుకున్నారు.

తండాకు చెందిన బాధిత రైతులు, గిరిజనులతో సంబంధిత అధికారులు మాట్లాడారు.

తండాకు కేటాయిస్తా మన్న (భూమి) స్థలం విషయమై అధికారులు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిమ్జ్ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములు స్వాధీనం, కడీలు పాతి, ఫెన్సింగ్ పనులు అడ్డుకోవద్దని అధికారులు తండావాసులకు సూచించారు. తండాకు కేటాయిస్తామన్న(భూమి) స్థలాన్ని సర్వేయర్‌తో సర్వే చేయిస్తామని తహసీల్దార్ ప్రభులు హామీ ఇవ్వడంతో తండావాసులు శాంతించారు. అనంతరం పోలీసు బందోబస్తు మధ్య భూముల స్వాధీనం, కడీలు పాతి, ఫెన్సింగ్ ఏర్పాటు, మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులు యథావిధిగా కొనసాగాయి.

# అన్నదాతల ఆందోళన



**అయిజ, ఏప్రిల్ 21 :** ఆరుగాలం కష్టపడి పండించిన కల్లెదుటే తడిసిపోతుండడంతో రైతుల గుండెల్లో గుబులు రేగింది. పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తరలించినా సకాలంలో తూకం వేయకపోవడం, గన్నీ బ్యాగుల కొరత, తరలింపునకు లారీలు సకాలంలో రాకపోవడం వంటి కారణాలతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయి. దీనికి తోడు అకాల వర్షాలు రైతులను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోని మొక్కజొన్న ధాన్యం తడవకుండా సర్కారు టార్పాలిన్లు అందించాల్సి ఉన్నప్పటికీ అవేవి రైతులకు అందించక పోవడంతో రైతులే టార్పాలిన్లు సమకూర్చుకొని రక్షణ కల్పించికుంటున్నారు. కొందరు రైతులు మొక్కజొన్న, వరి ధాన్యాన్ని కల్లాల్లోనే నిల్వ చేసుకోవడంతో అకాల వర్షానికి తడుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతదశలో ఉన్న వరి, మొక్క జొన్న పంటలు నేలకొరిగే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం సాయంత్రం అయిజ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అకాల వర్షం కురిసింది.

దీంతో పట్టణంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ కొనుగోలు కేంద్రంలో నిల్వ చేసిన మొక్కజొన్న ధాన్యం రైతులు ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో ధాన్యాన్ని భద్ర పర్చేందుకు అష్టకష్టాలు పడ్డారు.

కొందరు రైతులు గన్నీ బ్యాగుల్లో నింపి టార్పాలిన్లతో రక్షిస్తున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి, మొలకలు వస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మంలో తగ్గిన మిర్చి ధర



- ఒక్కరోజే క్వింటాకు రూ.600 ధమాల్
- ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'

**రఘునాథపాలెం, ఏప్రిల్ 21:** అనుకున్నదే జరిగింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి వ్యాపారుల జిమ్మిక్కు నిజమని రుజువైంది. పంట తగ్గితే ధర పెంచడం, పంట పెరిగితే ధర తగ్గించడం ఇక్కడ ఏళ్లుగా సాగుతున్న కుట్ర తంతు. దీనిపై ఆదివారం 'పంట తగ్గింది.. ధర పెరిగింది' పేరుతో 'నమస్తే తెలంగాణ' వార్తను ప్రచురించింది. అనుకున్నట్లుగానే వ్యాపారులు మిర్చి ధరను అమాంతం తగ్గించేశారు. సోమవారం రూ.22 వేలు పలికిన క్వింటా మిర్చి ధర మంగళవారానికి రూ.21,400 జెండాపాటగా పలికింది.తెలంగాణ సమాచారంఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఒకటి రెండురోజులు ధరను పెంచి మిర్చి రైతుల్లో ఆశలు కల్పించడం, పంట పెద్ద మొత్తంగా రాగానే అమాంతం తగ్గించేయడం ఇక్కడ వ్యాపారులకు వెన్నతో పెట్టిన విద్య. ఏళ్లుగా వ్యాపారులు సాగిస్తున్న ఈ వ్యవహారంపై మార్కెట్ అధికారులు, పాలకవర్గాలు ఏనాడూ దృష్టి సారించి అరికట్టిన దాఖలాలు లేవు. దీంతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారుల ఇష్టారాజ్యానికి తిరుగులేకుండా పోయింది. ఫలితంగా కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చే రైతులు ఏళ్లుగా వ్యాపారుల ధన దాహానికి బలవుతూనే ఉన్నారు. మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు 25వేల మిర్చి బస్తాలను రైతులు తీసుకొచ్చారు. వ్యాపారులు నెంబర్‌వన్ మిర్చిని సైతం జెండాపాటకు రూ.2 వేల నుంచి రూ.3 వేల తేడాతో కొనుగోలు చేయడం కనిపించింది.

## సిసి రోడ్,ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించినషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్గుడి తండాలో సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 21:**కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో రెడ్డిపాలెం కమాన్ నుండి అక్కి వేణి గూడ వరకు సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.మల్లాపూర్ లో లబ్ధిదారులు స్వర్ణలత ధరణి కుమార్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.అలాగే మల్లాపూర్ తాండ పరిధిలోని గుడి తండాలో సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,సర్పంచ్ లు దయానంద్ గుప్తా, గోవింద్ గౌడ్,బోకుల శ్రీరాములు,మీనాక్షి దశరథ్ నాయక్,మాజీ సర్పంచులు చిర్ర సాయిలు, రాందాస్ నాయక్,ఉప సర్పంచ్ స్వరూప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ శివ రెడ్డి, చెన్నారెడ్డి,బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి,వార్డ్ సభ్యులు వరుణ్ గౌడ్,కిషోర్ గౌడ్,చిర్ర ప్రశాంత్, సురేందర్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దు గౌడ్,దయ్యాల శ్రీను, నాయకులు దయ్యాల మల్లేష్,లక్ష్మణ్ నాయక్, విశాల్,కుమ్మరి యాదయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## మహిళలు బిల్లు ను పార్లమెంటులో ప్రతిపక్షాలు అడ్డుకోవడం సరికాదు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 21(నమస్తే భరత్)**మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందాల్సిన అత్యంత ముఖ్యమైన చట్టమని బిజెపి పత్తికొండ నియోజకవర్గం నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి చట్టసభల్లో తగిన అవకాశాలు కల్పిస్తే సమాజంలో సమానత్వం మరింత బలపడుతుందని అన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకున్నారని, రాజకీయాల్లోనూ వారికి సమాన అవకాశాలు ఇవ్వడం అవసరమని తెలిపారు.మహిళా బిల్లును రాజకీయ లాభనష్టాల దృష్టితో కాకుండా, దేశ భవిష్యత్తు దృష్ట్యా పరిశీలించి ప్రతిపక్షాలు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కులు, గౌరవం కాపాడే దిశగా అన్ని పార్టీలు ఒకే వేదికపైకి రావాలని కోరారు. మహిళ బిల్లు పార్లమెంటులో ఆమోదించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి పార్టీ నాయకులు కూడా ఎంతో కృషి చేశారని తెలిపారు. వచ్చే పార్లమెంటు సమావేశాలలో కచ్చితంగా మహిళ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలపడం ఖాయమని, అలాగే డి లిమిటేషన్ బిల్లు కూడా త్వరలో పార్లమెంటులో ఆమోదం పొందడం ఖాయమని, తద్వారా రాష్ట్రంలో పార్లమెంటు, శాసనసభ స్థానాలు కూడా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపురం గ్రామ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మాజీ నక్సలైట్ బడే దామోదర్





**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్** కాల్వపల్లి బడే దామోదర్ అన్నను మర్యాద పూర్వకంగా సంతోషంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయనతో వివిధ సామాజిక అంశాలపై చర్చించారు వివిధ గ్రామల అభివృద్ధిని ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణపై కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ తెలిపారు.

మాజీ నక్సలైట్ బడే దామోదర్ కూడా సమాజంలో శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన ఎలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుడందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్,మహిపతి లక్మయ్య,యూత్ నాయకులు తడక హరీష్, అనిల్,తడక సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర గంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన , డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్



**నమస్తే భారత్ :-**మరిపెడ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర గంగయ్య కుటుంబాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ పరామర్శించారుఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కలిగిస్తూ, తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.బోర గంగయ్య మరణం పార్టీకి మరియు ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. గంగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతి తెలియ జేశారు.వారి వెంటజిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి అప్సర్ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గంధసిరి అంబరీష జిల్లా నాయకులు కాలం రవీందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్ మాజీ వార్డు సభ్యులు గుండ గాని వెంకన్న రాంపురం సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి మూడవ కౌన్సిలర్ పానుగోత్ రాములు 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము 14వ వార్డ్ కౌన్సిలర్ జాటోత్ సురేష్ నాయక్ 15 వ వార్డ్ కౌన్సిలర్ లునావత్ రమేష్ నాయక్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ పట్టణ నాయకులు మెంచు అశోక్ ,షేక్ తాజుద్దీన్ దేవరశెట్టి లక్ష్మీనారాయణ బాష్పంగు రవికాంత్ గారు ,షేక్ అఫ్జల్ బోడ రవి నాయక్ , బంక ప్రమోద్ , షేక్ అక్బర్ , జాటోత్ లక్ష్మణ్ నాయక్ , మాలోడన్ కరణ్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం



**నమస్తే భారత్ :-**తొర్రూరు పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని జిల్లా సంక్షేమ అధికారి సబితా తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో పోషన్ పక్వాడ ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు. పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు.ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. బాలింతలకు పోషకాహార కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సబితా మాట్లాడుతూ. గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు.ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం, బాలామృతం ప్లస్, కోడిగుడ్లు, ఇతర పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. గర్భిణులు, చిన్నారులు రక్తహీనతతో బాధపడకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలని సూచించారు.బలహీనంగా ఉన్న చిన్నారులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమ ంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సిడిపిఓ కమలాదేవి, ఏ సి డి పి ఓ సంకీర్తన, సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, జలగం సునీత, ఉషారాణి, గౌసియా, నాగ మణి, శోభ, విజయ, సరిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా ఆదిలాబాద్



హైదరాబాద్ : ఈ వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు జనం అల్లాడుతున్నారు. తెలంగాణలో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉన్నది. ఆదిలాబాద్ జిల్లా అయితే ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా నిలిచింది. అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' తాజాగా ప్రపంచంలోని 100 అత్యంత వేడి నగరాల జాబితాను రూపొందించింది. ఆ జాబితాలో ఆదిలాబాద్ 14వ స్థానంలో నిలిచింది.సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాలలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎల్డోరాడో వెదర్ జాబితాలో మహారాష్ట్రలోని అకోలా 45 డిగ్రీలతో అగ్రస్థానంలో ఉంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తే.. కొత్తగూడెం, గద్వాలలో 43.3, నిర్మల్, నిజామాబాద్‌లలో 43.0 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ ప్రాంతంలో ఎండలు ఇంత తీవ్రంగా ఉండటానికి భౌగోళిక కారణాలతోపాటు అటవీ విస్తీర్ణం తగ్గడమే ప్రధాన కారణమని వాతావరణ శాఖ (ఐఎండీ) శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రలోని విదర్భ సరిహద్దులో ఉండటంవల్ల మధ్య భారతం నుంచి వీచే పొడి, వేడి గాలులు ఇక్కడ ఉష్ణోగ్రతలను అమాంతం పెంచుతున్నాయి. దీనికి తోడు 2021లో 18,561 చదరపు కిలోమీటర్లుగా ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 18,456 చదరపు కిలోమీటర్లకు తగ్గింది. ప్రధానంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో పచ్చదనం తగ్గడం వల్లే సహజసిద్ధమైన చల్లదనం లోపించి హీట్ వేవ్స్ తీవ్రత పెరుగుతోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ సమాచారంరాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు కూడా గ్లోబల్ హీట్ లిస్టులో చేరుతున్నాయి. మూసీ నది పరీవాహక ప్రాంతం కావడం, వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, భూగర్భ జలాలు పడిపోవడంవల్ల ఇక్కడ వేడి ఎక్కువగా ట్రాప్ అవుతోంది. నగరంలోని న్యూ నాగోల్ ప్రాంతంలో 41.7 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా.. ముషీరాబాద్‌లో 41.6, అంబర్‌పేటలో 41.4, మల్కాజిగిరి, ఎల్బీనగర్ ప్రాంతాల్లో 41.3, మెహదీపట్నంలో 41.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

## ఆర్టీసీ జేఏసీతో చర్చలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం




హైదరాబాద్ :ఆర్టీసీ జేఏసీ సమ్మె హెచ్చరికలపై ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది. సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ జేఏసీతో చర్చలకు ఆహ్వానించింది. సాయంత్రం ఐదు గంటలకు సెక్రటేరియట్‌లో ఆర్టీసీ యాజమాన్యం, జేఏసీ నేతలతో ప్రభుత్వ పెద్దలు సమావేశం కానున్నారని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు.కాగా, అంతకుముందు సమ్మెపై ఈదరు వెంకన్న మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారానికి రేపటి నుంచి సమ్మె చేపడుతున్నామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని పేర్కొన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చి 41 రోజులు అవుతున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం తమను చర్చలకు పిలవలేదని తెలిపారు. కనీసం సమ్మె నివారణ చర్యలు కూడా చేపట్టలేదని పేర్కొన్నారు.ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతుందని హెచ్చరించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను అన్నారు.

## రాహుల్ గాంధీ పార్లమెంటులో హుందాగా వ్యవహరించలేదు: ఎంపీ డీకే అరుణ



మహబూబ్ నగర్, ఏప్రిల్ 21: ఇటీవలే లోక్ సభలో మహిళల రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో అధికార ఎన్డీయే పార్టీలు..ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు మహిళలు అంటే చిన్న చూపుని, చట్ట సభల్లోకి మహిళలు రావడం అంటే ఇష్టం లేదంటూ ఎన్డీయే పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ప్రతిపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నారని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ డీకే అరుణ తెలిపారు. దేశాన్ని ఉత్తర,దక్షిణ భారత దేశం పేరుతో విడగొట్టే చర్యలకు పూనుకుంటున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో హుందాగా వ్యవహరించలేదని, మహిళా రిజర్వేషన్ వల్ల ప్రధాని మోదీకి మంచి పేరు వస్తుందనే అడ్డుకున్నారంటూ ఎంపీ అరుణ మండిపడ్డారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. మహిళలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి సమయం వచ్చినప్పుడు బుద్ధిచెప్పాలి. జీడీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి సీట్లు హైదరాబాద్‌లో అధికంగా పెరగాలనే ఉద్దేశమా. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం పర్యటించనున్నారు.

## బదిలీల జాతర షురూ! భార్యాభర్తలకు బంపర్ ఆఫర్..



హైదరాబాద్ :తెలంగాణ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించింది. గత కొంతకాలంగా నిలిచిపోయిన బదిలీల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. మే 1వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ బదిలీల ప్రక్రియ కొనసాగనుంది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, అటు పరిపాలన సౌలభ్యం, ఇటు ఉద్యోగుల వ్యక్తిగత అవసరాలను సమన్వయం చేస్తూ ప్రభుత్వం కొత్త నిబంధనలను రూపొందించింది ప్రభుత్వం విడుదల చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం.. 2026 జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీకి అర్హులు. అయితే, ఏ ఒక్క ఉద్యోగిని కూడా ఒకే చోట నాలుగేళ్లకు మించి కొనసాగించకూడదని ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల సుదీర్ఘ కాలంగా ఒకే చోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలగనుంది.నిబంధనలు ఇవే:గరిష్ట పరిమితి: ఏ క్యాడర్‌లోనైనా సరే మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 40 శాతానికి మించి బదిలీలు చేయకూడదు.రిటైర్మెంట్ మినహాయింపు: 2027 మే 31లోపు పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులను వారి అభ్యర్థన మేరకు మాత్రమే బదిలీ చేయాలి. ఒకవేళ వారు ప్రస్తుతమున్న చోటే కొనసాగాలనుకుంటే వారిని ఇబ్బంది పెట్టకూడదు.స్పౌజ్ కేసులకు వెసులుబాటు: భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైన వారికి బదిలీల్లో ప్రాధాన్యత మరియు మినహాయింపులు కల్పించారు. తెలంగాణలో గత రెండేళ్లుగా బదిలీల ప్రక్రియపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఎన్నికల కోడ్, పరిపాలనాపరమైన కారణాలు, అంతకు ముందు జరిగిన '317 జీవో' గందరగోళం వల్ల బదిలీలు నిలిచిపోయాయి. దీనివల్ల వేలమంది ఉద్యోగులు తమ సొంత జిల్లాలకు లేదా అనుకూలమైన ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా భార్యాభర్తలు వ్యక్తమయ్యాయి.

# ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతుంది.. ఆర్టీసీ జేఏసీ వార్నింగ్



హైదరాబాద్ :తమ సమస్యల పరిష్కారానికి రేపటి నుంచి సమ్మె చేపడుతున్నామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని పేర్కొన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చి 41 రోజులు అవుతున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం తమను చర్చలకు పిలవలేదని తెలిపారు. కనీసం సమ్మె నివారణ చర్యలు కూడా చేపట్టలేదని పేర్కొన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అడుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఈదురు వెంకన్న మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఈ అంశాన్ని విస్మరించిందని అన్నారు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామని వెల్లడించారు. ఈవీ బస్సులు తీసుకొస్తూ హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఈదురు వెంకన్న ఆరోపించారు. ఆర్టీసీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎవరూ భయపడవద్దని.. కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతుందని హెచ్చరించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు.గత ప్రభుత్వం వేసిన కమిటీతో మీకేం సంబంధమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈదురు వెంకన్న నిలదీశారు. కాలయాపన కోసమే కమిటీ పేరుతో నాటకమాడుతున్నారని మండిపడ్డారు. నష్టాల్లో ఉన్న మెట్రో రైలు వ్యవస్థను వెంటనే విలీనం చేశారు.. కానీ ఆర్టీసీని మాత్రం విలీనం చేయకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా చర్చలకు పిలిస్తే జేఏసీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మహాలక్ష్మీ పథకంపై శ్వేతపత్రం ఇవ్వండి: థామస్ రెడ్డిఆర్టీసీని అన్యాక్రాంతం చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందని జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి ప్రశ్నించారు. మహాలక్ష్మీ పథకానికి ఎన్ని నిధులు విడుదల చేశారో.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి తన కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఫైవ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటిషనర్ ఆరోపించారు.నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందన్న

ఢిల్లీ హైకోర్టు..

ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని

స్పష్టం చేసింది.

## కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్లు కూడబెట్టుకుంది: కడియం శ్రీహరి



జనగామ, ఏప్రిల్ 21: సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకు వచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుంది'

అని ఎమ్మెల్యే కడియం

శ్రీహరి పేర్కొన్నారు.

## హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్.. ఈ పార్కులో సఫారీ, ట్రెక్కింగ్ ఇంకా ఎన్నో.. వీకెండ్ లో ఫుల్ చిల్..



హైదరాబాద్ :ఉరుకులు పరుగుల జీవితం, ఉద్యోగాలు, బిజినెస్ అంటూ పెద్దలు.. స్కూల్స్, కాలేజీలు అంటూ విద్యార్థులు ఇలా అంతా బిజీగా ఉంటారు. వీకెండ్ వచ్చిందంటే నగరంలోని ఏ సినిమాకో షాపింగ్ కో వెళ్తుంటారు. అయితే ఎప్పుడూ ఈ కాంక్రీట్ జంగిల్ మధ్యే కాకుండా అలా పచ్చని ప్రకృతి నడుమ హాయిగా కొద్దిసేపు సేద తీరాలని.. సిటీ ట్రాఫిక్ ను మర్చిపోయి ఆహ్లాదకరమైన వాతావరణంలో కాసేపు విశ్రాంతి తీసుకోవాలని ఉందా..? అయితే మీకు గుడ్ న్యూస్. నిత్యం బిజీగా ఉండే భాగ్య నగర వాసుల కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే ఇటీవల హైదరాబాద్ కు సమీపంలో అనంతగిరి ఎకో అర్బన్ పార్క్ ను ప్రారంభించింది.తెలంగాణ అటవీ శాఖ భాగ్యనగరాన్ని అత్యంత సుందరంగా మార్చేందుకు అడుగులు వేస్తోంది. తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరి కొండల్లో పర్యటకులకు మరింత ఆహ్లాదాన్ని పంచేలా సరికొత్త హంగులతో ఎకో అర్బన్ పార్క్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అనంతగిరి అడవుల్లో నందిఘాట్ సమీపంలో సుమారు 80 హెక్టార్ల విస్తీర్ణంలో రూ. 2.50 కోట్ల అంచనా వ్యయంతో ఈ అత్యద్భుతమైన ఎకో పార్కును అటవీశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా ఈ పార్కును పర్యటకుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు.ఇక ఈ ఎకో అర్బన్ పార్కులో టూరిస్టుల కోసం ప్రత్యేకమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు. పర్యటకులను మైమరిపించేలా ఎంట్రాన్స్ గేట్లు, ట్రెక్కింగ్ పాత్ లు, సముద్ర నీటిమట్టానికి 700 మీటర్ల ఎత్తున పెద్ద వాచ్?టవర్, సావనీర్ షాపు, గ్రాస్ లాండ్ ఏరియాలో పెద్ద గజబోలు, అర్బన్ పార్కులో రెండు గజబోలు, అలాగే పార్కుకు తూర్పు వైపున మరో వాచ్ టవర్ నిర్మించారు. ఈ వాచ్ టవర్ ద్వారా అనంతగిరి ఫారెస్ట్ వ్యూను ఆస్వాధించొచ్చు.పర్యటకుల వసతి కోసం ప్రస్తుతం నాలుగు కాటేజీలను ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సందర్శకుల సంఖ్యను బట్టి మరిన్ని కాటేజీలను నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ కాటేజీలను ఆన్ లైన్ లేదా నేరుగా బుకింగ్ చేసుకోవచ్చు. అలాగే పర్యటకుల కోసం బుష్ బ్రేక్ ఫాస్ట్, బర్డ్ వాచ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. ఇక ఎకో పార్కులో ఒకరోజు ఒక వ్యక్తికి రూ. 3,800 గా నిర్ణయించారు. ఇందులోనే బ్రేక్ ఫాస్ట్, భోజనంతో పాటు వసతి సదుపాయం కూడా కల్పిస్తారు. ఇక అలాగే ఇద్దరికి అయితే రూ. 7,600 చొప్పున ఎంట్రీ ఫీజును నిర్ణయించినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో పర్యటకుల తాకిడి పెరిగే అవకాశం భావిస్తున్నారు.

# సికింద్రాబాద్ నుంచి స్పెషల్ ట్రైన్: హాల్ట్ స్టేషన్లు..




హైదరాబాద్ : సికింద్రాబాద్ నుంచి హరిద్వార్- రిషికేష్- మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్ర పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. మథుర- బృందావన్ వంటి ప్రఖ్యాత పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. గంగా హారతి దీనికి అదనం. రిషికేష్ లో గంగా హారతిని తిలకించే అవకాశం యాత్రీకులకు లభించింది.. ఈ టూర్ ద్వారా.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. 9 రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 12వ తేదీన సికింద్రాబాద్ నుండి ఈ భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 702 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 160, 3ఏసీ- 490, 2ఏసీ- 52. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ కు భువనగిరి, జనగాం, ఖాజీపేట్, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, వార్ధా, నాగ్ పూర్ స్టేషన్‌లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.మథుర దర్శనంతో ఈ యాత్ర మొదలవుతుంది. అక్కడ కృష్ణ జన్మభూమిని దర్శించుకోవచ్చు. ప్రత్యేక పూజలు చేయవచ్చు. అనంతరం కోణార్క్ సూర్య దేవాలయాన్ని సందర్శించవచ్చు. అనంతరం బృందావన్ కు వెళ్తుందీ ఈ ఎక్స్ ప్రెస్. అక్కడ బాంకే బిహారీ ఆలయం, ప్రేమ్ మందిర్ లను దర్శించుకునే వెసలుబాటు ఉంది. అక్కడి నుండి నేరుగా మాతా వైష్ణోదేవి ఆలయానికి చేరుకుంటారు యాత్రీకులు. ఈ ఆలయానికి సమీపంలో ఉన్న కాట్రా స్టేషన్ కు వెళ్తుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.అక్కడి నుండి కాలినడక/గుర్రం/డోలీపై యాత్రీకులు వైష్ణోదేవి ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. దీనికి అయ్యే ఖర్చును యాత్రీకులు సొంతంగా భరించాల్సి ఉంటుంది. కాట్రా నుంచి వైష్ణోదేవి ఆలయం సుమారు 14 కిలోమీటర్ల దూరం ఉంటుంది. దర్శన టిక్కెట్, హెలికాప్టర్, బ్యాటరీ చేసుకోవాలి.

## కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయించు.. బండి సంజయ్‌కు ఎంపీ చామల సవాల్



హైదరాబాద్, ఏప్రిల్ 21 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది రాహుకేతు గ్రహమని బండి సంజయ్ అంటున్నారని.. అసలు బండి సంజయ్ ఏ గ్రహమో చెప్పాలని ఎద్దేవా చేశారు. అసలు నవగ్రహాల్లో ఆయన ఉన్నారా...? అని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బండి సంజయ్ ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. తెలంగాణలోని పెండింగ్ సమస్యలను పరిష్కారించాలనే ఆలోచన ఆయనకు ఏమైనా ఉందా...? అని నిలదీశారు. మెట్రో ఫేజ్ 2, ట్రిపుల్ ఆర్, మూసీ ప్రక్షాళన విషయంలో బండి సంజయ్ వైఖరి ఏంటి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. భువనగిరి లోక్‌సభ పరిధిలోకేంద్రం చెప్పుకొచ్చారు.

# నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట



**అమరావతి, ఏప్రిల్ 21 :** నీతి ఆయోగ్ 'దివ్య భారత్' నివేదికలో ఏపీ పర్యాటకానికి పెద్దపీట వేసింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు నీతి ఆయోగ్ సూచించింది. ఏపీని ఒక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్న కూటమి ప్రభుత్వానికి నీతిఆయోగ్ నివేదిక ఒక మైలురాయిగా నిలవనుంది. 13 పేజీల సమగ్ర నివేదికతో పాటు, 1:20 నిమిషాల నిడివి గల ప్రత్యేక వీడియో ద్వారా ఏపీ పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచానికి నీతి ఆయోగ్ పరిచయం చేసింది. భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఆకాంక్షించే సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌లకు ఈ నివేదిక మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఏపీలో ఏ నెలలో ఎక్కడికి వెళ్తే బాగుంటుందో వివరించింది. ఏపీని సందర్శించేందుకు అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు అత్యంత అనువైన సమయమని నీతి ఆయోగ్ సూచించింది. రాష్ట్రంలోని ప్రకృతి ప్రాంతాలు, ప్రసిద్ధ చారిత్రక కట్టడాలు, పురాతన కోటలు, సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహలు, విశాల సముద్రతీరం, ఆధ్యాత్మిక ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన స్థానిక వంటకాలు, సంప్రదాయ వస్త్రాలు, హస్త కళాకృతులు, బౌద్ధారామాలు, పర్యాటక ఉత్సవాలు, ఘనమైన వారసత్వం తదితర విశేషాలను నీతి ఆయోగ్ తన జాబితాలో వెల్లడించింది. కూచిపూడి, విలాసిని నాట్యాల వంటి సంప్రదాయ కళలకు ఏపీ కేంద్రమని, ఇక్కడి ఆత్మీయ ఆతిథ్యం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుందని నీతి ఆయోగ్ తన జాబితాలో అభివర్ణించింది. ప్రకృతి ఒడిలో అరకు వ్యాలీ, లంబసింగి, మారేడుమిల్లి, పాపికొండలు, కురుపాం అటవీ ప్రాంతాలు, నల్లమల్ల అడవులు, హార్సిలీ హిల్స్, కొల్లేరు, పులికాట్ సరస్సు, కోనసీమలకు చోటు దక్కింది. కొత్తపల్లి, రంప, తలకోన, ఎత్తిపోతల జలపాతాలు, కంభం చెరువు, కోనం, తాటిపూడి రిజర్వాయర్లకు నీతి ఆయోగ్ జాబితాలో స్థానం లభించింది. వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల్లో తప్పనిసరిగా చూడాల్సిన వాటిలో కంబాలకొండ, కోరింగ మడ అడవులు, నేలపట్టు, ఉప్పలపాడు పక్షి సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. చారిత్రక యాత్రగా బొర్రా గుహలు, బెలూం గుహలు, ఉండవల్లి, మొగల్రాజపురం, ఉదయగిరి గుహలు చూడాలని వెల్లడించింది. గండికోట (గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియా), కొండపల్లి కోట, చంద్రగిరి, గుత్తి కోటలు తప్పక సందర్శించాలని సూచించింది. రుషికొండ, సూర్యలంక, కొత్తపట్నం బీచ్‌లు, ఎర్రమట్టి దిబ్బలు, ఇటీవల గిన్నీస్ రికార్డుల్లోకెక్కిన 5 శతాబ్దాల నాటి తిమ్మమ్మ మర్రిమాను, కాకినాడ హోప్ ఐల్యాండ్‌కు స్థానం లభించింది. తిరుమల వేంకటేశ్వరస్వామి, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ, అన్నవరం, సింహాచలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విశాఖపట్నం అప్పికొండ శ్రీ సోమేశ్వర ఆలయం, పాలకొల్లు క్షీరారామ క్షేత్రం, మహానంది, యాగంటి, పరిటాల ఆంజనేయ స్వామి, రామతీర్థం ఆలయాలకు జాబితాలో చోటు దక్కింది. అమరావతి మహాచైత్య, బావికొండ బౌద్ధ స్మారకాలు, కడప పెద్ద దర్గా, నెల్లూరు బారా షాహిద్ దర్గా, గుంటూరు జేఎం బాప్టిస్ట్ చర్చి, చేబ్రోలు చర్చిలు ఈ జాబితాలో ఉన్నాయి. రాజమహేంద్రవరం రైల్వే వంతెన, కోనసీమలోని దిండి, విజయవాడ కృష్ణానది, తిరుపతిలోని వేంకటేశ్వర దక్కింది.

## బంగాళాఖాతంపై ఆవర్తనం- ఏపీలో ఈ జిల్లాల్లో వర్షాలకు ఛాన్స్



**అమరావతి :** ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదు. ఉపరితల ఆవర్తనం వల్ల మొన్నటివరకు వర్షాలు పడ్డాయి గానీ ఇప్పుడు పరిస్థితి మళ్లీ మొదటి కొచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీలకు పైగా ఎండ కాయడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవుతున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఈ పరిస్థితుల మధ్య తీపికబురు అందింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో నేడు, రేపు కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ద్రోణి ప్రభావంతో నేడు అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎండ, వడగాలులు, ఉక్కపోత తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఈ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. నేడు 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని అన్నారు. మరో 29 మండలాల్లో సాధారణ వడగాలులు ప్రభావం చూపుతుందని చెప్పారు. మంగళవారం నాడు 54 మండలాల్లో తీవ్ర, 15 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని వివరించారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సమీపిస్తున్న వేసవి సెలవులు.. ఏపీ విద్యాశాఖ కీలక ఆదేశాలు.. అన్ని పాఠశాలల్లో కౌన్సిలింగ్..



**అమరావతి :** వేసవి సెలవులు వస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఏపీ విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. వడ దెబ్బ, వడ గాలుల ప్రభావం, నదులు, చెరువులు, కాలువల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాలల్లో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించింది. పాఠశాలలు పూర్తవ్వకముందే అన్ని స్కూళ్లల్లో ఈ కౌన్సిలింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఏప్రిల్ నెల చివరకు వచ్చేశాం.. మరో వారం, పది రోజులలో ఈ నెల పూర్తవుతుంది. ఏప్రిల్ నెలాఖరు వచ్చిందంటే విద్యార్థులకు పండగే.. విద్యా సంవత్సరం పూర్తి అయ్యి.. వేసవి సెలవుల సీజన్ వస్తూ ఉండటంతో ఈ వారం రోజులు ఎప్పుడు పూర్తవుతాయా అని విద్యార్థులు అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవులలో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా కౌన్సిలింగ్ నిర్వహించాలంటూ కీలక ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలు పూర్తయ్యేలోపు కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సాధారణంగా వేసవి సెలవులు వచ్చేసరికి విద్యార్థులు కాలువలు, చెరువుల్లో ఈతకు వెళ్తుంటారు. పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, వడ గాలుల నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వేసవి సెలవుల్లో ప్రమాదాల బారిన పడకుండా, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై విద్యార్థులకు పాఠశాలల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. స్కూళ్లు పూర్తికాకముందే ఈ కౌన్సిలింగ్ సెషన్లు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 11వ తేదీ వరకూ మొత్తం 49 రోజుల పాటు సమ్మర్ హాలీ డేస్ ఉంటాయి. ఈ నేపథ్యంలో సెలవుల్లో పెద్దల పర్యవేక్షణ లేకుండా కాలువలు, చెరువులు, నదుల సమీపానికి వెళ్లవద్దని విద్యార్థులను ఏపీ విద్యాశాఖ హెచ్చరించింది. తెలియని నీటి ప్రాంతాల్లో ఈతకు దిగవచ్చని సూచించింది. అలాగే ఏదైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తినప్పుడు ఇతరులను సూచించింది.

# ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం మాయ మాటే.. బొలిశెట్టి సత్యనారాయణ




**అమరావతి :** కొల్లేరు సరిహద్దుల అంశంపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధి నుంచి ఆ 20వేల ఎకరాలను మినహాయించాలని కోరింది. అయితే ఈ లేఖపై జసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాయడం మాయ మాటే అంటూ బాంబ్ పేల్చారు. ఏపీ ప్రభుత్వం మళ్లీ పాత పాటే పాడిందంటూ బొలిశెట్టి ఘాటుగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొల్లేరుకు సంబంధించిన అంశాలపై కేంద్రానికి లేఖ రాసింది. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం సరిహద్దుల మార్చేందుకు అనుమతించాలని కోరింది. అభయారణ్యం పరిధి నుంచి 20 వేల ఎకరాల జిరాయితీ, డీ–పట్టా భూముల్ని మినహాయించాలని కోరింది. ఏపీ కేబినెట్‌లో ఫిబ్రవరి 24న చేసిన తీర్మానాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ సభ్య కార్యదర్శికి రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే లేఖ రాశారు. అయితే ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కొల్లేరు సరిహద్దులపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని చెప్పడం పూర్తిగా మాయ మాటగా అభిప్రాయపడ్డారు బొలిశెట్టి సత్యనారాయణ. ఏపీ ప్రభుత్వం కేంద్ర సాధికార కమిటీకి (సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ) పంపిన లేఖను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. తాజాగా ఏపీ ప్రభుత్వం కేంద్రానికి అంటూ విమర్శించారు.

## ఏపీ వక్ఫ్ బోర్డ్ కీలక నిర్ణయం.. విద్యార్థులకు భారీ విద్యా పథకం




**విజయవాడ, ఏప్రిల్ 21 :** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ వక్ఫ్ బోర్డ్ సమావేశం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆయా అజెండాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్య ఖర్చులను వక్ఫ్ బోర్డ్ భరిస్తుందని తెలిపారు. 'తాలీం ఏ హునర్' పేరుతో వక్ఫ్ బోర్డు ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు నడుపుతోందని.. అదే పేరుతో ఈ విద్యా పథకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం 500 మందికి ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యను అమలు చేస్తామని వెల్లడించారు. రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ మెయిన్స్, నీట్ కోసం ఉచిత శిక్షణ ఇప్పిస్తామని వివరించారు. మొదటి ఏడాది 250 మందితో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని.. రెండో ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్య అందజేస్తామని తెలిపారు.

# డీలిమిటేషన్ బిల్లు ఇలా నెగ్గించుకోండి-అమిత్ షాకు సాయిరెడ్డి 3 ఐడియాలు..



**అమరావతి :** దేశవ్యాప్తంగా లోక్ సభ సీట్ల పెంపుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు వీలుగా కేంద్రం ఈ మధ్యే మహిళా బిల్లును తీసుకొచ్చింది. అయితే దీన్ని లోక్ సభలో మూడింట రెండొంతుల మెజార్టీ లేకపోవడంతో నెగ్గించుకలేకపోయింది. ఈ నేపథ్యంలో విపక్షాలపై ఎన్డీయే పార్టీలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేంద్రం వద్ద ఈ బిల్లుల్ని ఇప్పట్లో నెగ్గించుకునే మార్గం కనిపించడం లేదు. అయినా త్వరలోనే మరో సారి ఈ బిల్లులు తెస్తామని కేంద్రం చెబుతోంది. ఈ తరుణంలో డీలిమిటేషన్ బిల్లు ఎలా నెగ్గించుకోవాలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సూచిస్తూ వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన తాను చెప్పిన మూడు సూత్రాలు అమలు చేస్తే ఈ బిల్లులు నెగ్గించుకోవడం కష్టమేమీ కాదని, వాటిని వ్యతిరేకించే ధైర్యం కూడా ఎవరికీ ఉండదని తేల్చిచెప్పేశారు. ఈ మేరకు హోం మంత్రి ఏఅమిత్ షా కీలకమైన రక్షణలతో రాజ్యాంగ సవరణను తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. డీలిమిటేషన్ బిల్లు నెగ్గేందుకు విజయసాయిరెడ్డి చెప్పిన మూడు సూత్రాల్లో బిల్లులో రాష్ట్రాల వారీగా సీట్లలో 50% పెరుగుదలను చూపే ఒక లిఖితపూర్వక షెడ్యూల్ ఉండాలన్నారు. అలాగే మహిళలకు 33% రిజర్వేషన్‌తో రాజ్యసభ సీట్లను 50% విస్తరించడం, దీంతో పాటు 1971 నాటి ప్రామాణికం ప్రకారం దక్షిణ భారతదేశ లోక్‌సభ వాటాను కొనసాగించడం చేయాలని సూచించారు. ఈ మూడు పాయింట్లను అమలు చేయగలిగితే డీలిమేషన్ బిల్లు నెగ్గడం అసాధ్యం కాదని విజయసాయిరెడ్డి అమిత్ షాకు సూచించారు. వీటిపై అమిత్ షా ఎలా స్పందిస్తారో చూడాలి మరి.


# అంబటి రాంబాబుకు షాక్.. మళ్లీ కేసు..



**అమరావతి :** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు షాక్ తగిలింది. గుంటూరు నగరంపాలెం పోలీసులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 18న గుంటూరు కలెక్టరేట్ వద్ద అంబటి రాంబాబు నిరాహార దీక్ష చేశారు. అయితే అంబటి రాంబాబు అనుమతి లేకుండా దీక్ష చేశారని.. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయని ఆరోపిస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు తన ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అంబటి రాంబాబు డిమాండ్ చేస్తున్నారు.

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదైంది. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సోమవారం రోజున అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. తన ఇంటి మీద దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబటి రాంబాబు ఏప్రిల్ 18న నిరాహార దీక్ష చేశారు. అయితే అంబటి రాంబాబు అనుమతుల్లేకుండా కలెక్టరేట్ ఎదురుగా నిరాహార దీక్ష చేశారని నగరంపాలెం పోలీసులు చెప్తున్నారు. కలెక్టరేట్ ఎదురుగా దీక్ష వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని.. వేరే ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలని ముందే చెప్పినప్పటికీ .. అంబటి రాంబాబు అనుమతుల్లేకుండా దీక్ష శిబిరం ఏర్పాటు చేసినట్లు పోలీసులు చెప్తున్నారు. దీంతో దీక్షా శిబిరం వద్ద పెద్ద సంఖ్యలో గుమికూడి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారని పేర్కొంటూ అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. మరోవైపు అంబటి రాంబాబు ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసుతో పాటుగా.. అక్రమంగా లాటరీ నిర్వహించారనే కేసులను అంబటి రాంబాబు ప్రధానంగా ఎదుర్కొంటున్నారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులోఅంబటి రాంబాబు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అయితే అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగింది. కొంతమంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు అంబటి రాంబాబు నివాసం వద్ద భీభత్సం సృష్టించారు. కార్ల అద్దాలను ధ్వంసం చేసి.. ఇంటిపై దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇల్లు, చేశారు.

## ఆ ఒక్క కారణంతో నన్ను డిస్మిస్ చేశారు.. నాకు చంద్రబాబు ఉద్యోగం ఇవ్వలేదు, నా పోరాటం ఆగదు: వెంకట్రామిరెడ్డి



**అమరావతి :** ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించినందుకే.. తనను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారని చెప్పుకొచ్చారు ఏపీ ఉద్యోగ సంఘం నేత కాకర్ల వెంకట్రామిరెడ్డి . తాను ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసినట్లుగా ఆధారాల ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాను ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం చేసినట్లుగా ఆరోపించారని.. ఆ డిపోలో సీసీ ఫుటేజ్ బయటపెట్టాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని.. అందుకే ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేయాలనుకున్న సమయంలో.. వారిని భయపెట్టడానికి తనను డిస్మిస్ చేశారని ఆరోపించారు. తనను ఉద్యోగం నుంచి తొలగించిన అంశంపై సీఎస్‌కు లేఖ ఇస్తానని.. ఈ నిర్ణయంపై పునరాలోచించాలని కోరతానన్నారు వెంకట్రామిరెడ్డి. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తానని తేల్చి చెప్పారు. తనకు చంద్రబాబు ఉద్యోగం ఇవ్వలేదని.. లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగం సంపాదించానన్నారు. తాను బెదిరింపులకు భయపడేవాడిని కాదని.. పోరాటం కొనసాగిస్తానన్నారు. తాను ఎన్నికల్లో ఎక్కడా ఏ పార్టీకి ఓటు వేయమని చెప్పలేదని.. గతంలో ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నేతల్ని పక్కన పెట్టుకుని ధర్నాలు చేయలేదా అంటూ వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. తాను జగన్ బంటును అనుకుంటే అనుకోనివ్వండి.. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిందని.. ఈ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు రోడ్డుపైకి వస్తారనే భయంతో తనను డిస్మిస్ చేశారని.. ఉద్యోగులు అంత అమాయకులు కాదు, తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఘాటుగా స్పందించారు. ఎన్నికల సమయంలో తాను తప్పు చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగినందుకే కక్షసాధిస్తున్నారని వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. అయినా సరే వెనక్కు తగ్గేదిలేదని.. ప్రభుత్వం ఉద్యోగులకు చేస్తున్న ద్రోహంపై నిలదీస్తూనే ఉంటానన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు పీఆర్సీ లేదు, ఐఆర్ ఇవ్వలేదన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు తనను ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కరోనా కష్ట కాలంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను చెప్పుకొచ్చారు.

## పెద్ద దస్తగిరి హత్య వెనక వైసీపీ పెద్దల హస్తం: మంత్రి కొలుసు పార్థసారథి




ఈరోజు (మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు.

**అమరావతి, ఏప్రిల్ 21 :** వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. దస్తగిరి ఇంట్లో విలువైన డాక్యుమెంట్లు దొరికాయి.. పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు.

# ఏపీలో రైతులకు ఊరట.. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు చాలా ఈజీ.. కీలక నిర్ణయం



**అమరావతి :** ఏపీలో రైతులు కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. కొత్త విద్యుత్ కనెక్షన్లు రెండు నెలల్లోనే ఇచ్చేందుకు డిస్కంలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముందు పెండింగ్ దరఖాస్తుల్ని క్లియర్ చేసి.. ఆ తర్వాత రెండు నెలల్లో కొత్త కనెక్షన్ ఇచ్చేలా కసరత్తు చేస్తోంది. పెండింగ్ దరఖాస్తుల్ని మరో రెండు నెలల్లో క్లియర్ చేయాలని భావిస్తున్నారు .ఆంధ్రప్రదేశ్‌లో రైతులు కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియ సులభతరం చేయాలని నిర్ణయించింది. ఇకపై నెలల తరబడి ఆలస్యం చేయకుండా.. రైతులు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసిన రెండు నెలల్లోనే అందించేలా కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం అధికారుల దగ్గర పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తుల్ని జూన్, జులై నాటికి క్లియర్ చేయాలని భావిస్తున్నారు. రైతులు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్‌లో రూ.6వేలు చెల్లించాల్సి ఉంటుంది. డిస్కంలు రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు అయ్యే ఖర్చును భరిస్తాయి. 180 మీటర్ల వైరు, మూడు విద్యుత్ స్తంభాలు రైతుకు అందిస్తారు. కాకపోతే రైతులు దరఖాస్తును బట్టి ట్రాన్స్‌ఫార్మర్, ఇతర ఖర్చులతో సహా రూ.60వేల వరకు భరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయానికి వస్తే.. ఎస్పీడీసీఎల్ (తిరుపతి)లో 28,594 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సీపీడీసీఎల్ (విజయవాడ)లో 10,526 దరఖాస్తులు.. ఈపీడీసీఎల్ (విశాఖపట్నం) పరిధిలో 4,100 దరఖాస్తులు ఉన్నాయి.

# నకిలీ ఈనో, నెస్కేఫ్ కాఫీ బ్రాండ్స్ గుట్టు రట్టు.. నలుగురి అరెస్ట్



న్యూఢిల్లీ :దేశ రాజధానిలో మరో నకిలీ దందా బయ టపడింది. బ్రాండెడ్ ఉత్పత్తులైన ఈనో నెస్కేఫ్ పేరిట నకిలీ ఉత్పత్తులను తయారుచేసి సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టురట్టయింది. నకిలీ ఈనో పౌడర్, నెస్కేఫ్ కాఫీ పొడి తయారీ రాకె ట్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. రూ.20 లక్షల విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిర్దిష్ట సమా చారం ఆధారంగా మధు విహార్ ప్రాంతంలో పోలీసులు సోదాలు నిర్వహించి.. రెండు అక్రమ యూనిట్లను గుర్తించారు. అక్కడ ఫేక్ ఈనో పౌడర్, నెస్కేఫ్ కాఫీ పొడిని తయా రుచే స్తున్నట్టు అధికారులు తేల్చారు. నకిలీ జుచీూ పౌడర్, కల్తీ కాఫీ సాచెట్లను ఉత్పత్తి చేసి.. వాటిని హోల్‌సేల్, రిటైల్ ధరలకు పలు ప్రాం తాల్లోని మార్కెట్లకు సరఫరా చేస్తున్నారని అధి కారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.20 లక్షల విలువైన మూడు ప్యాకేజింగ్ యంత్రాలు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న దాదాపు లక్ష ఈనో సాచెట్లు, యాభై వేల కాఫీ సాచెట్లు, 500 కిలోల కాఫీ పొడి, యాసిడ్ డ్రమ్ములు, ప్యాకేజింగ్ రోల్స్, స్టిక్కర్లు, కార్టన్, ఇతర తయారీ సామగ్రిని సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. సంబంధిత కంపెనీల ప్రతినిధుల తనిఖీ అన ంతరం వాటిని సీజ్ చేశామన్నారు. ఆ వస్తువులను తాము తయారు చేయలేదని, అలాగే ఏ లైసెన్సింగ్ ఒప్పందం పేర్కొన్నట్టు చెప్పారు.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ చిక్కుల్లో యూసఫ్ పఠాన్

పశ్చిమ బెంగాల్ :త్వరలో పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గెలుపే లక్ష్యంగా అన్ని ప్రధాన పార్టీలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయిలో ఉంది. ఇక పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ టీఎంసీ ఎంపీ, టీమిండియా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ చిక్కుల్లో పడ్డాడు. ఓ వ్యక్తిపై దాడి చేశారనే ఆరోపణలతో యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు, మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం..
మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో ఒక కారు వెళ్తున్న క్రమంలో గుంతలోని నీరు రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న



కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా చిలికి చిలికి గాలివానలా మారి.. పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు. ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు.
దాడికి ఉపయోగించిన కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), 3(5) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ, ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ యపడుతున్నారు.

# కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు




తిరువనంతపురం: కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందు వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలి చ్చింది. కోజికోడ్‌లోని పెర ంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూ మ్‌ను తెరిచేందుకు ప్రయ త్నించారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు.కాగా, ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను వివరణ ఇచ్చింది.

# పెట్రోల్ కష్టాలకు చెక్: ఇక మద్యంతోనే పరుగులు తీయనున్న కార్లు

హైదరాబాద్:ప్రస్తుతం దేశంలో అమల్లో ఉన్న 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్(జు20) కంటే ఓ అడుగు ముందుకేసి.. 85 శాతం ఇథనాల్, కేవలం 15 శాతం పెట్రోల్ ఉండేలా కొత్త నిబంధనలను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దీని కోసం ప్రభుత్వ వర్గాల్లో ఇప్పటికే ఏకాభి ,ప్రాయం కుదిరిందని.. మార్కెట్ టెస్టింగ్ కూడా ప్రాథమికంగా పూర్తయిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీని వల్ల చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారయ్యే ఆల్కహాల్ ఆధారిత ఇంధనమే భవిష్యత్తులో వాహనాలకు ప్రధాన వనరుగా మారనుంది.దిగుమతుల తగ్గింపు – ఆర్థిక భరోసాప్రస్తుతం భారత్ తన చమురు అవసరాల కోసం 90 శాతం విదేశీ దిగు మతులపైనే ఆధారపడుతోంది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అంత ర్జాతీయ చమురు సంక్షోభం దృష్ట్యా ఇంధన స్వయం



సమృద్ధిని సాధించడం భారత్‌కు అత్యవసరం. ఈ పరిస్థితుల వల్ల ముడిచమురు ధరలు పెరిగే అవకాశం ఉండటంతో ఇంధన భద్రత కోసం భారత్ ఈ ఆల్కహాల్ ఆధారిత ఇంధనపై దృష్టిని సారించింది. జు85 ఇంధనాన్ని వినియోగంలోకి తీసుకురావడం వల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేసే స్వచ్ఛమైన ఇంధనాన్ని అందించవచ్చు. ఇది రైతు లకు తమ పంటలకు మంచి ధర లభిం చేలా చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.ఫ్లెక్స్ ఫ్యూయల్ ఇంజన్ల అవసరం సాధా రణ పెట్రోల్ ఇంజన్లు 85 శాతం ఇథనాల్‌ను తట్టుకోలేవు. అధిక ఆల్కహాల్ శాతం వల్ల ఇంజన్ భాగాలు తుప్పు పట్టడం లేదా సీల్స్ దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, దీని కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు మాత్రమే ఈ ఇంధనాన్ని వాడాల్సి ఉంటుంది. రాబోయే రెండేళ్లలో ఇటువంటి ఇంజన్లతో కూడిన వాహనాలను తయారు చేయాలని వాహన తయారీ సంస్థలను ప్రభుత్వం కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇప్పటికే 100 శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలను ప్రదర్శించి, ఈ దిశగా సానుకూల సంకేతాలు ఇచ్చారు..మౌలిక సదుపాయాలు, భవిష్యత్తు సవాళ్లుజు85 ఇంధన వినియోగం కేవలం వాహనాలకే కాకుండా, అంతర్జాతీయ విమానాల్లో వాడే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌లో కూడా కలిపేందుకు ప్రభుత్వం చేస్తోంది.

# తమిళనాడులో ఆ పార్టీదే అధికారం సట్టా బజార్ ఫిక్స్

తమిళనాడు: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ తమిళనాడులో ప్రచారం హోరెత్తుతోంది. డీఎంకే, అన్నా డీఎంకే, టీవీకే.. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ ప్రతివ్యూహాలను రూపొంది ంచుకు ంటోన్నాయి. టీవీకే పూర్తిస్థాయిలో ఎన్నికల బరిలో నిల్చోవడం వల్ల త్రిముఖ పోరు ఏర్పడింది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ హోరాహోరీ పోరు తప్పకపోవచ్చు. ఈ పరిణామాల మధ్య అసెంబ్లీ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఫాలోది సట్టా బజార్ తాజాగా తన అంచనాలను వెల్లడించింది. దీంతో పాటు అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంపై అంకెలు, సీట్ల మెజారిటీతో సహా తన ప్రిడిక్షన్ల గురించి వివరించింది.ఫాలోది సట్టా బజార్ అంచనాల ప్రకారం చూస్తే మొత్తం 234 మంది సభ్యులు ఉన్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే ప్రభంజన కనిపిస్తుంది. ముఖ్యమంత్రి స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమైంది. తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటుంది. 2021లో జరిగిన ఎన్నికల మాదిరిగానే పట్టును నిలుపుకొంటుంది. నాటి ఎన్నికల్లో డీఎంకే– కాంగ్రెస్ కూటమి స్వీపింగ్ విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. డీఎంకే సొంతంగా 133 సీట్లు సాధించింది.మొత్తంగా కూటమి 159 సీట్లు గెలుచుకుని స్టాలిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అప్పట్లో. ఇప్పుడు కూడా అదే స్థాయిలో సీట్లను డీఎంకే కూటమి దక్కించుకుంటుందని సట్టా బజార్ అంచనావేసింది. డీఎంకే కూటమికి మొత్తంగా 141 నుంచి 144 సీట్లు లభిస్తాయని పేర్కొంది. మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంలో ఏఐఏడీఎంకే ఈ ఎన్నికలతో ఉనికిని కోల్పోయే అవకాశాలు లేకపోలేదు. ఏఐఏడీఎంకే– బీజేపీ కూటమి ఇప్పుడు కూడా ప్రతిపక్ష పాత్రకే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది



సట్టా బజార్ అంచనాలను బట్టి చూస్తోంటే. అన్నా డీఎంకే, ఇతర పార్టీల నుండి తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల ప్రకారం డీఎంకే ముందంజలో ఉందని ఈ సట్టా బజార్ తేల్చి చెప్పింది. ఏఐఏడీఎంకేకు 45–55 సీట్లు మాత్రమే గెలిచే అవకాశం ఉందని అంచనా వేసింది. విజయ్ సారథ్యంలోని టీవీకే ఎన్ని స్థానాల్లో గెలుస్తుందనే వివరాలు ఇందులో వెల్లడి కాలేదు.
ఎంతో ఉత్కంఠ రేపుతున్న పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.


# శబరిమల కేసులో సుప్రీంకోర్టులో కొనసాగుతున్న వాదనలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: శబరిమల కేసు విచారణలో భాగం సుప్రీంకోర్టులో రాజ్యాంగ ధర్మాసనం ముందు మంగళవారం వాదనలు కొనసాగుతున్నాయి. విగ్రహం కేవలం వస్తువు కాదు.. హిందూ ధర్మంలో విగ్రహం అనేది కేవలం మట్టి లేదా రాయి కాదు, అది నిర్దిష్ట లక్షణాలు కలిగిన 'సజీవ దైవం' అని పిటీషనర్ తరపు సీనియర్ న్యాయవాది వివి గిరి తన వాదన వినిపించారు. దేవాలయంలో ప్రతిష్ఠిం చిన విగ్రహానికి చట్టపరమైన వ్యక్తిత్వం ఉంటు ందంటూ సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఆయన వివ రణ ఇచ్చారు.శబరిమల అయ్యప్పస్వామి 'నైష్ఠిక బ్రహ్మచారి' రూపంలో ఉంటారని.. ఆ స్వామి ప్రత్యేక లక్షణాలను గౌరవించడం ఆరా ధనలో భాగమేనని పేర్కొన్నారు. ప్రతి దేవా లయానికి దానికంటూ ఒక ప్రత్యేకమైన ఆరాధనా పద్ధతితోపాటు సంప్రదాయం ఉం టుందని వివరించారు. వాటిని మార్చడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనానికి గుర్తు చేశారు. గుడికి వెళ్ళేది దైవంపై నమ్మకాన్ని చాటుకోవడానికి.. అంతేకానీ అక్కడి దైవ లక్షణాలను లేదా సంప్రదాయాలను ప్రశ్నించడానికి కాదని వి.వి. గిరి తన వాదనలు వినిపి ంచారు.అలాగే మతపరమైన వాదనలు వినిపించారు.

# పాక్‌కు ప్యాంట్ తడిచిపోయే వార్నింగ్: ఏడాది తర్వాత మళ్ళీ..

న్యూఢిల్లీ :"మానవత్వం హద్దులు దాటితే.. మా స్పందన అత్యంత కఠినంగా ఉంటుంది. న్యాయం జరిగి తీరుతుంది. భారతదేశం ఎప్పటికీ మర్చిపోదు." ఇది సరిహద్దులో ఉగ్రవాదాన్ని పెంచి పోషి స్తున్న శత్రువులకు భారత సైన్యం పంపిన తాజా హెచ్చరిక. గతేడాది పహల్గామ్ అడవుల్లో జరిగిన పిరికిపంద ఉగ్రదాడికి ఏడాది పూర్త వుతున్న సందర్భంగా, భారత సైన్యం తన 'పటిష్ట సంకల్పాన్ని' సోషల్ మీడియా వేదికగా మరోసారి చాటిచెప్పింది. ప్రతీకారం అంటే ఎలా ఉంటుందో చూపించిన 'ఆపరేషన్ సిం దూర్' దృశ్యాలను గుర్తు చేస్తూ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించింది.పహల్గామ్ గా యం.. ఆపరేషన్ సిందూర్ మంట!సరిగ్గా ఏడాది క్రితం, ఏప్రిల్ 22, 2025న పహల గ్గామ్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి ఒడిగట్టారు. అయితే, భారత్ ఈసారి కేవలం ఖండనలతో సరిపెట్టుకోలేదు. దాడి జరిగిన రెండు వారాలకే.. అంటే మే 6–7 తేదీల్లో అర్ధరాత్రి వేళ భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరు తో ప్రళయంలా విరుచుకుపడింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాద శిబిరాలపై ఖచ్చి తత్వంతో కూడిన దాడులు నిర్వహించి, శత్రువు కోటలను మట్టికరిపించింది.'ఆపరేషన్ సిం దూర్' భారత సైన్యం యొక్క వ్యూహాత్మక విజ యానికి నిదర్శనంగా నిలిచింది. తొమ్మిది ప్రధాన ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసు కున్న ఈ దాడుల్లో జైషే మహ్మద్, లష్కరే తోం య్బా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థలకు చెందిన 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందులో కేవలం ఉగ్రవాదులే కాకుండా, వారికి శిక్షణ ఇచ్చే మాస్టర్ మైండ్లు, సూత్రధారులు కూడా ఉండటం గమనార్హం.




పౌరులకు ఎటువంటి హాని కలగకుండా, కేవలం ఉగ్రవాద స్థావరాలనే ధ్వంసం చేయడం ద్వారా భారత్ తన సైనిక పటిమను ప్రపంచానికి చాటింది."కొన్ని హద్దులు దాటకూడదు"సైన్యం తాజాగా షేర్ చేసిన పోస్ట్‌లో "కొన్ని హద్దులను ఎప్పటికీ దాటకూడదు" అనే సందేశం పాకిస్థాన్‌కు నేరుగా ఇచ్చిన వార్నింగ్‌గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీంర్చుకున్నా, ఉగ్రవాదంపై పోరులో భారత్ అణుమాత్రం కూడా వెనక్కి తగ్గదని, మరోసారి అలాంటి ప్రయత్నం చేస్తే చేసింది.

# రాత్రి వేళ ద్విచక్ర వాహనాలు, పగలు పిలియన్ రైడింగ్‌పై నిషేధం: ఈసీ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల రాకపోకలపై ఎన్నికల కమిషన్ కీలక ఆంక్షలు విధించింది. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి హింసకు తావులేకుండా స్వేచ్ఛగా, సజావుగా సాగేందుకు వీలుగా బైక్ ర్యాలీలపై నిషేధం, పిలియన్ రైడింగ్స్‌పై ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. ఈ ఆంక్షలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈనెల 23న మొదటి విడత పోలింగ్ జరిగే 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈసీ విధించిన ఆంక్షలు అమలులో ఉంటాయి.ఈసీ ఆదేశాల ప్రకారం, సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ రోడ్లపై బైకులు, వాహనాలను అనుమతించరు. వైద్యం, కుటుంబ ఫంక్షన్ల వంటి ఎమర్జెనీ అవసరాలకు మాత్రం మినహాయింపు ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి బెదిరింపులు, అడ్డంకులకు వీల్లేకుండా



బైక్ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించినట్టు ఈసీ తెలిపింది. అత్యవసర సందర్భాల్లో మినహా ఉదయం 6 గంటల నుంచి సాయ ంత్రం 6 గంటల వరకూ పిలియన్ రైడింగ్‌పై నిషేధం అమల్లో ఉంటుంది.పోలింగ్ రోజు పరిమితమైన సడలింపులను ఈసీ కల్పించింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్, ఇతర అత్యవసర పనుల కోసం పిలియన్ రైడర్స్‌గా ట్రావెల్ చేసేందుకు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు.

# చావు అంచుల దాకా వెళ్లి.. గాల్లో 4 గంటల నరకం

హైదరాబాద్: హైదరాబాద్ టూ హుబ్లీ.. ఫ్లైట్ చేరాల్సిన సమయం దాటిపోయింది. కింద చూస్తే కారుమబ్బులు, పైన చూస్తే ప్రాణాల కోసం ప్రార్థనలు. ఆ విమానం ఒక గూడు లేని పక్షిలా గాల్లోనే చక్కర్లు కొడుతుంటే.. లోపల ప్రయాణికుల గుండె చప్పుడు వేగమందుకుంది. నిమిషం ఒక యుగంలా గడిచింది. అది సాంకేతిక లోపమా? లేక ప్రకృతి ప్రకోపమా? అంతుచిక్కని ఆందోళన మధ్య 'ఫ్లై91' ప్రయాణికులు అనుభవించిన ఆ నరకం అంతా ఇంతా కాదు!సోమవారం మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలకు.. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 'ఫ్లై91' విమానం ప్రశాంతంగా గాల్లోకి లేచింది. అంతా సవ్యంగా ఉంటే సాయంత్రం 4:30 కల్లా హుబ్లీలో ల్యాండ్ అవ్వాలి. కానీ, విధి మరోలా తలచింది. హుబ్లీ గగనతలంలోకి చేరుకోగానే




వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ప్రతికూల పవనాలు, దట్టమైన మేఘాలు ల్యాండింగ్‌కు రెడ్ సిగ్నల్ ఇచ్చాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుండి అప్రమత్తత సందేశం రావడంతో పైలట్ విమానాన్ని గాల్లోనే ఉంచాల్సి వచ్చింది.దిక్కుతోచని స్థితిలో నాలుగు గంటల ప్రయాణంపైలట్‌కు పరిస్థితి తెలుసు, కానీ ప్రయాణికులకు మాత్రం ఏం జరుగుతుందో అర్థం కాలేదు.

# లీకైన విజయ్ వ్యూహం! 40 శాతం ఓట్లతో సీఎం పీఠం

తమిళనాడు: తమిళ రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే చర్చ.. 2026లో కోటపై ఎగిరే జెండా ఎవరిది? అటు డీఎంకే, ఇటు అన్నాడీఎంకే వంటి దిగ్గజ పార్టీల మధ్య 'తమిళగ వెట్రి కజగం' అడుగులు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. జస్ట్ పార్టీ పెట్టడమే కాదు, ఏకంగా అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు దళపతి విజయ్ టీమ్ ఒక పక్కా 'రోడ్ మ్యాప్' సిద్ధం చేసింది. కేవలం 40% ఓట్లను సాధిస్తే చాలు.. తమిళనాడు పీఠం దక్కుతుందని టీవీకే అగ్రనాయకత్వం ధీమాగా ఉంది. అసలేంటి ఆ లెక్క? విజయ్ నమ్ముకున్న ఆ 40% ఓటర్లు ఎవరు?టీవీకే అగ్రనాయకత్వం నమ్ముతున్న లెక్కల ప్రకారం.. తమిళనాడు ఓటర్లలో 40 ఏళ్లలోపు ఉన్న యువత సుమారు 40% ఉన్నారు. వీరిలో



60% మంది యువత ఓట్లను రాబట్టగలిగితే, అది మొత్తం ఓటర్లలో 24 శాతానికి సమానం అవుతుంది. సినిమా క్రేజ్, విజయ్ పట్ల యువతలో ఉన్న క్రేజ్ తమకు ఈ 24% ఓట్లను సులువుగా తెచ్చిపెడుతుందని పార్టీ అంతర్గత విశ్లేషణలో తేలింది. ఈ యంగ్ ఓటర్లే విజయ్ గెలుపు గుర్రం కాబోతున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిమహిళలు, కూలీలే తదుపరి టార్గెట్..కేవలం యువత మాత్రమే కాదు, ఇతర వర్గాలను కూడా ఆకర్షించేలా విజయ్ వ్యూహాలు ఉన్నాయి.మహిళా ఓటర్లు: 40 ఏళ్లు పైబడిన మహిళా ఓటర్లలో కనీసం 8% మంది మద్దతును కూడగట్టడం.బ్లూకాలర్ కార్మికులు: దైనందిన కూలీలు, బ్లూ కాలర్ ఉద్యోగులైన పురుషుల్లో మరో 8% ఓట్లను రాబట్టడం.ఈ విధంగా 24% (యువత) ం 8% (మహిళలు) ం 8% (కార్మికులు) కలిపి మొత్తం 40% ఓట్ల మార్కును చేరుకోవడమే టీవీకే లక్ష్యం. ఈ మేజిక్ ఫిగర్ గనుక సాధిస్తే, తమిళనాడులో కనీసం 120 స్థానాల్లో విజయం సాధించి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చని లేదా కనీసం హంగ్ ఏర్పడితే కింగ్ మేకర్‌గా మారొచ్చని ఆ పార్టీ నాయకత్వం బలంగా నమ్ముతోంది.ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రాకర్ రమేష్ బాలా వెల్లడించిన ఈ గణాంకాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, విజయ్ పార్టీ క్షేత్రస్థాయిలో ఈ వర్గాలను ఎంతవరకు ప్రభావితం చేయగలదన్నదే ఇప్పుడు కీలకం. ఒకవైపు నియోజకవర్గాల్లో పర్యటనలు, మరో వైపు పక్కాగా వేసుకున్న ఈ ఓటు బ్యాంక్ లెక్కలు చూస్తుంటే, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాట పెను మార్పులు సంభవించేలా కనిపిస్తున్నాయి. దళపతి విజయ్ వేసిన ఈ '40% ఫార్ములా' వర్కౌట్ అయితే తమిళనాడు రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైనట్టే!

బుధవారం, ఏప్రిల్
22, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## కెప్టెన్ మార్పు రుతురాజ్ స్థానంలో



ఇండియన్ ప్రీమియర్ లీగ్ అత్యంత చెత్త ప్రదర్శనతో నిరాశపరుస్తున్న జట్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఒకటి. ఒకప్పుడు మహేంద్ర సింగ్ ధోనీ నేతృత్వంలో పలు టైటిల్లు గెలిచి, ప్రతీ టోర్నీలోనూ హాట్ ఫేవరెట్ గా ఉండే సీఎస్కే జట్టు గురించి గత ఐపీఎల్ నుంచి ఫ్యాన్స్ పట్టించుకోవడమే మానేశారు. దీనికి ప్రధాన కారణం జట్టు కెప్టెన్సీయే. 2024లో ధోనీ నుంచి కెప్టెన్సీ అందుకున్న రుతురాజ్ గైక్వాడ్ తొలి సీజన్ ఫర్వా లేదనిపించినా గత సీజన్ లో ఐదు మ్యాచ్ లే ఆడాడు. ఈసారి ఐపీఎల్ లోనూ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీతో పాటు ఆటతీరు కూడా పతనమైంది. ఈ సీజన్ లో ఇప్పటివరకూ ఆడిన ఆరు మ్యాచ్ లలో రుతురాజ్ స్కోర్లు 6, 28, 7, 15, 7, 19. దీన్ని బట్టి అతని ఆటతీరు అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు ఫీల్డింగ్ లో తప్పిదాలు, కెప్టెన్సీ తప్పిదాలు అన్నీ కలిసి అతనిపై ఒత్తిడి పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో రుతురాజ్ ను తప్పించి మరొకరికి అవకాశం ఇచ్చే విషయాన్ని టీమ్ ఫ్రాంచైజీ పరిశీలించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.
ఈ సీజన్ లో టీమిండియా స్టార్ బ్యాట్స్ మెన్ సంజూ శాంసన్ రాకతో రుతురాజ్ గైక్వాడ్ పై ఒత్తిడి అమాంతం పెరిగిందని సీఎస్కే మాజీ ప్లేయర్ సుబ్రమణియం బద్రీనాథ్ అభిప్రాయపడ్డారు. సీఎస్కే యాజమాన్యం అతడిని కెప్టెన్సీ నుంచి తొలగించి, ఆ బాధ్యతను సంజు సామ్సన్‌కు అప్పగించే విషయంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.. అతను కెప్టెన్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని కాదు, కానీ కెప్టెన్సీ భారం అతని బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

# చెన్నై సూపర్ కింగ్స్ లో బిగ్ వికెట్ డౌన్: ఐపీఎల్ మొత్తానికే దూరం

ఈ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అధ్వాన్నం. ఏదీ కలిసి రావట్లేదు. ఇప్పటికే ఆడిన ఆరు మ్యాచ్ లల్లో నాలుగింట్లో ఓడింది. నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్ లల్లో విజయాలు సాధించి గాడినపడిందనుకునే లోపే సన్ రైజర్స్ హైదరాబాద్ రూపంలో భారీ అడ్డంకి ఎదురొచ్చింది. దీన్ని అధిగమించలేక చతికలపడిందా మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్. అటు ధోనీ కూడా అందుబాటులో ఉండట్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రతి మ్యాచ్ కూ దాట వేస్తోన్నాడు. ఈ పరిస్థితుల్లో చెన్నై సూపర్ కింగ్స్ కు మరో షాక్ తగిలింది. యంగ్ స్టార్ బ్యాటర్ ఆయుష్ మాత్రే జట్టుకు దూరం అయ్యాడు.



చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ఇతనొక్కడే. హామ్‌స్ట్రింగ్ గాయంతో ఈ టోర్నమెంట్ నుంచి తప్పుకొన్నాడు. మొదట్లో మూడు వారాల పాటు అందుబాటులో ఉండబోడని భావించినప్పటికీ.. అది రివర్స్ అయింది. మాత్రేకు స్కానింగ్ తీయించగా.. గాయం తీవ్రత తెలిసివచ్చింది. రెండు నెలల పాటు అతనికి విశ్రాంతి అవసరమని తేల్చారు. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)తో జరిగిన మ్యాచ్ సందర్భంగా మాత్రేకు గాయం అయింది. రన్ తీస్తుండగా గాయపడ్డాడు. ఫిజియో టామీ సిమ్‌సెక్ చికిత్స తర్వాత కూడా అతను ఇబ్బంది పడ్డాడు. కనీసం సింగిల్ తీయలేకపోయాడు. ఆ తర్వాత ఓ తొందరపాటు షాట్‌తో అవుట్ అయ్యాడు. తన సహచరుడు రామకృష్ణ ఘోష్, ఫిజియో సహాయంతో మైదానం వీడాడు. ఈ గాయం వల్ల మాత్రే కనీసం నాలుగు మ్యాచ్‌లకు దూరం కావొచ్చని వార్తలొచ్చాయి. 23న ముంబై ఇండియన్స్, 26న గుజరాత్ టైటాన్స్, మే 2న ముంబై ఇండియన్స్, 5న ఢిల్లీ కేపిటల్స్ తో మ్యాచ్ లకు అతను దాదాపుగా ఆడకపోవచ్చని భావించారు. ముంబైలో అతనికి స్కాన్ తీశారు. గాయం తీవ్రత అంచనాలకు మించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో మొత్తం టోర్నమెంట్ నుంచి వైదొలిగాడు. మే 10న లక్నో సూపర్ జెయింట్స్ తో మ్యాచ్‌కు తిరిగి వస్తాడని అనుకోవడం కూడా తొందరపాటే అయింది దీంతో. గాయానికి ముందే ఆయుష్ మాత్రే హామ్‌స్ట్రింగ్‌కు బ్యాండేజీ కనిపించింది. దీంతో అతను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడాడు. మాత్రే గాయంపై హస్సీ మాట్లాడాడు. హామ్‌స్ట్రింగ్ ఇంజ్యూరీగా తేల్చాడు.

## వరల్డ్‌కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్.. జట్టు ఎంపికలో బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం..

ఇటీవలే ముగిసిన పొట్టి ప్రపంచకప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ వార్తలు కలకలం రేపుతున్నాయి. కెనడా క్రికెట్ జట్టు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తీగ లాగడంతో డొంక కదులుతోంది. ఐసీసీని, క్రీడాభిమానులను ఆశ్చర్యానికి గురి చేసిన ఈ ఎపి సోడ్‌లో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. మెగా టోర్నీలో కెనడా జట్టు కూర్పును బిష్ణోయ్ గ్యాంగ్ ప్రభావితం చేసిందని సీబీసీ వార్త సంస్థ నివేదిక వెల్లడించింది. ఈమధ్యే భారత్, శ్రీలంక వేదికగా ముగిసిన పొట్టి ప్రపంచకప్‌లో కెనడా జట్టు మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కుంభకోణంలో కెనడా కేంద్రంగా పనిచేసే గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఉందని తెలిసింది. దిల్‌ప్రీత్ బజ్వా కెప్టెన్‌గా



నియమించడం నుంచి అతడికి అందరూ మద్దతుగా నిలవాలని, కొందరు ఆటగాళ్లను బెంచ్‌పై కూర్చోబెట్టొద్దని బిష్ణోయ్ బృందం సెలెక్టర్లను బెదిరించింది. ఒకవేళ ఎవరైనా బజ్వా మాట వినకుంటే తీవ్ర పరిణామాలు ఎదు ర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారని సీబీసీ వార్త సంస్థ వెల్లడించింది. చెన్నై వేదికగా కెనడా, న్యూజిలాండ్ మ్యాచ్ సమయంలో అవినీతి నిరోధక నియమావళి ఉల్లంఘన జరిగడంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి దృష్టి సారించింది. ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోబుతున్నారు? అని ఐసీసీని ప్రశ్నించగా.. ప్రస్తుతానికి మేము ఫిక్సింగ్, అవినీతి ఆరోపణలపై కామెంట్ చేయాలనుకోవడం లేదు అని ఐసీసీ మధ్యంతర అధ్యక్షుడు ఆండ్రూ ఫాగ్రవె తెలిపాడు. 15 పరుగులివ్వడంక్రికెట్ కెనడాలో పనితీరు లోపాలను, జట్టు ఎంపిక, మ్యాచ్ ఫిక్సింగ్‌కు అవకాశముందనే అంశాలను తాజాగా ఓ డాక్యుమెంటరీ హైలెట్ చేసింది. ఇందుకు ఉదాహరణగా కెనడా, న్యూజిలాండ్ మ్యాచ్‌ను పేర్కొంది. ప్రత్యర్థికి 174 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన కెనడా ఉద్దేశపూర్వకంగానే ఓడిపోయిందని, చేసింది.

## సీఎస్కేను వేధిస్తున్న గాయాలు.. ఈసారి విధ్వంసక హిట్టర్ ఔట్..

పంతొమ్మిదో సీజన్‌లో తేలిపోతున్న మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కీలక బ్యాటర్ సేవల్ని కోల్పోయింది. పవర్ ప్లేలో చెలరేగుతూ చెన్నైకి బ్యాటింగ్ అస్త్రంగా మారిన ఆయుశ్ మాత్రే విషయంలో అనుకున్నదే జరిగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో గాయ పడిన మాత్రే టోర్నీకి దూరమయ్యాడు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో 18 ఏళ్ల మాత్రే తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని మంగళవారం సీఎస్కే ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఐపీఎల్ మేటి జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆటగాళ్ల గాయాలు వరస షాక్‌లిస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి ఎంఎస్ ధోనీ అందుబాటులో లేడు.. ఈమధ్యే సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్ గాయంతో నిష్క్రమించగా.. ఇప్పుడేమో కుర్ర బ్యాటర్ ఆయుశ్ మాత్రే సైతం ఐపీఎల్‌కు దూరమయ్యాడు. ఎడమ కాలి కండరాల గాయంతో బాధ పడుతున్న అతడు కోలుకునేందుకు 6-12 వారాలు పట్టనుంది. దాంతో, వైద్యులు



విశ్రాంతి సూచించినందున మాత్రే సేవల్ని చెన్నై కోల్పోనుంది. అండర్-19 వరల్డ్‌కప్ హీరోగా పంతొమ్మిదో సీజన్‌లో అడుగుపెట్టిన మాత్రే.. 6 మ్యాచుల్లో 177.87 స్ట్రయిక్ రేటుతో 201 పరుగులు సాధించాడు.
రెండో పరుగు తీసే క్రమంలోఏప్రిల్ 18న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల ఛేదనలో క్రీజులోకి వస్తూనే బౌండ రీలతో చెలరేగిన మాత్రే.. ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో చెలరేగాడు. అయితే.. రెండో పరుగు తీసే క్రమంలో అనూహ్యంగా ఎడమ కాలి కండరాలు పట్టేయడంతో మాత్రే ఇబ్బంది పడ్డాడు. ఓవర్లో క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో ఔటైన మాత్రే.. నడవడానికి కష్టపడడంతో సహాయక సిబ్బంది చేయందించారు. మ్యాచ్ అనంతరం మాత్రే గాయంపై బ్యాటింగ్ కోచ్ స్పందించిన మైక్ హస్సీ.. ఐపీఎల్‌కు దూరమయ్యేలా ఉన్నాడని, కొత్త బ్యాటర్‌ను తీసుకుంటామని తెలి పాడు .'కండరాల చీలిక వచ్చి ఉండవచ్చు.. ఆ గాయం తీవ్రత ఎంతలా ఉందనేది తెలియదు. ఒకట్రెండు రోజుల్లో మాత్రేకు స్కానింగ్ పరీక్ష చేయిస్తాం. ఒకవేళ గాయం తీవ్రత పెద్దదైతే అతడు టోర్నీకి దూరమవ్వడం ఖాయం. మాత్రే అందుబాటులో లేకపోవడం నిజంగా మాకు చెడు వార్త. అతడు చాలా మంచిగా ఆడుతున్నాడు. ఇప్పుడు అతడు గాయపడినందున మరొకరికి అవకాశం ఇవ్వక తప్పదు. మూడో స్థానంలో ఆడేందుకు కొందరు ఆటగాళ్లు ఉన్నారు. అయితే.. ఎవరికి చోటు దక్కుతుంది అనేది ఆసక్తిగా ఉంది' అని హస్సీ వెల్లడించాడు.

# సన్‌రైజర్స్ కు డేంజర్ బెల్స్?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో 31వ మ్యాచ్‌కు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానుంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఢిల్లీ కేపిటల్స్ తలపడనుంది. జియోస్టార్ నెట్‌వర్క్ ఛానెల్‌లతో పాటు జియో హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ మ్యాచ్‌ను లైవ్ లో వీక్షించవచ్చు. ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్న సన్ రైజర్స్.. తొలి మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఓటమితో సీజన్ ప్రారంభిం చింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై గెలిచి పుంజుకున్నా, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్‌లపై స్వల్ప తేడాతో ఓడింది. ఇటీవల రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లపై వరుస విజయాలు సాధించి మంచి జోరు మీదున్న సన్ రైజర్స్ హైదరాబాద్, ఈ మ్యాచ్‌లో నాలుగో విజయంపై కన్నేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ రెండు వరుస విజయాలతో సీజన్‌ను ఘనంగా ప్రారంభించినా, తర్వాత రెండు ఓటములు చవిచూసింది. తన చివరి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై డేవిడ్ మిల్లర్ ఆఖరి



ఓవర్‌లో ఉత్కంఠభరిత గెలుపును అందించాడు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం పిచ్ సాధారణంగా బ్యాటింగ్ కు అనుకూలంగా ఉంటుంది. బౌలర్లకు కూడా సహకరిస్తుందనే విషయం సన్ రైజర్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌తో తేలింది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తే బౌలర్లు కూడా ఈ పిచ్ పై గణనీయమైన ప్రభావం చూపగలరని రుజువు చేసిందా మ్యాచ్. ఇక్కడ సెకెండ్ ఇన్నింగ్ ఆడే జట్టు గెలిచే అవకాశాలు ఎక్కువ. టాస్ గెలిచిన కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవచ్చు. సన్ రైజర్జ్ బ్యాటింగ్ ఆర్డర్ లో నిలకడ లోపించింది. ట్రావిస్ హెడ్ తన స్థాయికి తగ్గట్లు ఆడట్లేదు. అభిషేక్ శర్మ ఓ మ్యాచ్ లో తడాఖా చూపితే, మరో మ్యాచ్ లో చేతులెత్తేస్తోన్నాడు. నితీష్ కుమార్ రెడ్డీ అంతంతమాత్రమే. హెన్రిచ్ క్లాసెన్ క్లాసెన్ ఒక్కడే నిలకడగా ఆడుతున్నాడు. టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ అయ్యాడు. ఢిల్లీ కేపిటల్స్ లో మెరికల్లాంటి బౌలర్లు ఉండటం సన్ రైజర్స్ ప్రధాన అడ్డంకి కావొచ్చు. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ కేపిటల్స్ మధ్య హెడ్ టు హెడ్ రికార్డును పరిశీలిస్తే, ఇరు జట్లు ఇప్పటివరకు 26 మ్యాచ్‌లలో తలప డ్డాయి. ఇందులో సన్‌రైజర్స్ హైదరాబాద్ 13 మ్యాచ్‌లలో విజయం సాధించగా, ఢిల్లీ క్యాపిటల్స్ 11 మ్యాచ్‌లలో గెలిచింది. ఒక మ్యాచ్ టై అవ్వగా, మరొక మ్యాచ్ ఫలితం తేలకుండా ముగిసింది.
సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11లో.. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివంగ్ కుమార్, ప్రఫుల్ హింగ్, సాకిబ్ హుస్సేన్, ఈశాన్ మలింగ ఆడొచ్చు. ఇంపాక్ట్ ప్లేయర్: హర్ష్ దూబే ఆడే అవకాశం ఉంది.
ఢిల్లీ క్యాపిటల్స్ తుదిజట్టులో: పాథుమ్ నిశ్శంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సమీర్ రిజ్వీ, అక్షర్ పటేల్ (కెప్టెన్),శర్మకు ఛాన్స్ ఉంది.

## అన్నం, సాంబార్, కూరగాయలే.. హైకార్బ్ ఫుడ్‌తోనే బాడీబిల్డింగ్..

ఇన్‌స్టాలో ఉన్న ఈ వీడియో మీరు చూడాల్సిందే. ఇతనో నిర్మాణ రంగ కార్మికుడు. అతని ఫిట్‌నెస్ చూశారా? అతనెలా ఆ షేప్ తెచ్చుకున్నాడో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. చెన్నైలో పనిచేసే ఈ కార్మికుడు తినేది చాలా సింపుల్ ఫుడ్. హై కార్బ్ డైయిట్‌నే అతను తింటున్నాడు. అతని మెనూలో ప్రోటీన్ రిచ్ ఫుడ్ ఏదీ లేదు. చాలా ఆకట్టుకునేరీతిలో అతని బాడీ షేప్ తయారైంది. అయితే కాంటెంట్ క్రియేటర్ జయచంద్రన్ అతని వీడియో తీశాడు. అతని బాడీ బిల్డింగ్ రహస్యం ఏంటో తెలుసుకున్నాడు. వర్కౌట్ ఎలా ఉంటుందో కనుకొన్నాడు. ఈటింగ్ హ్యాబిట్స్ గురించి ఎంక్వైరీ చేశాడు. రోజూ ఎండలో పనిచేసే ఈ కార్మికుడు అయిదు రోజుల వర్కౌట్ ప్లాన్‌లో ఉన్నాడు. పని భారం ఎంత ఉన్నా.. వారానికి కనీసం 5 రోజులు అతను వర్కౌట్ చేస్తాడు. సోమవారం చెస్ట్ వర్కౌట్, మంగళవారం షోల్డర్ వర్కౌట్, బుధవారం బ్యాక్ వర్కౌట్, గురువారం బైసెప్స్, ట్రైసెప్స్, ఇక శుక్రవారం లెగ్ వర్కౌట్ చేస్తానన్నాడు. అయితే కార్మికుడు కావడం వల్ల ఎక్కువగా లెగ్ వర్కౌట్‌ను సీరియస్‌గా చేయబోనన్నారు. ఎందుకంటే తెల్లవారితే మళ్లీ పనికి వెళ్లాల్సి ఉంటుంది కాబట్టి ఆ ప్రెజర్ తీసుకోనన్నాడు. రోజంతా పనిచేయాలంటే



కార్బో డైట్ తప్పనిసరి. అందుకే అతను పెద్దగా ప్రోటీన్ డైయిట్‌పై ఆధారపడడం లేదు. రోజువారీ మెనూలో అన్నం, అరటిపండ్లు, గంజి ఉంటాయి. తన మెనూలో ఇడ్లీ, దోశ ఉండదన్నారు. తెల్ల అన్నంతో పాటు సాంబారు, రసం, కూరగాయలు ఎక్కువగా తీసుకుంటాడు. బీట్‌రూట్, క్యారెట్‌తో పాటు కూరగాయలతో చేసిన వంటలను ఎక్కువగా అతను ప్రిఫర్ చేస్తాడు. మూడు పూటలు అతను తెల్ల అన్నమే తింటాడట. చాలా అరుదుగా మాత్రమే పండ్లు తింటానన్నాడు. వారానికి ఓ సారి మాత్రమే మాంసాహారం తింటాడట. కేవలం మటన్ మాత్రం తింటాడు. చేపలు, కోళ్లు ముట్టుకోనన్నాడు. బాడీ షేప్ రావడానికి తానేమీ స్టిరాయడ్స్ వాడడం లేదన్నాడు. రోజుకు ఏడు గంటలు నిద్రపోతాడట. కేవలం ఇంట్లనే వండిన వంటనే సేవిస్తాడు. అతని లిస్టులో స్మోకింగ్ కానీ, డ్రింకింగ్ కానీ లేదు.


## వరుసగా మూడో సెషన్‌లో లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



అంతర్జాతీయంగా ఉన్న సానుకూల సంకేతాలవల్ల భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా ఇరాన్ మధ్య జరగనున్న చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించవచ్చనే ఆశలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా మంగళవారం ట్రేడింగ్‌లో సూచీలు భారీ లాభాలను నమోదు చేశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 753.03 పాయింట్లు లాభపడి 79,273.33 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 211.75 పాయింట్లు లాభపడి 24,576.60 వద్ద ముగిసింది. నెస్లే ఇండియా, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీల పెరుగుదలకు దోహదపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ సానుకూల వాతావరణం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.49 శాతం, స్మాల్‌క్యాప్ 0.88 శాతం మేర లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, రియల్టీ సూచీలు మంచి పనితీరు కనబరచగా నిఫ్టీ ఫార్మా వెనుకబడింది.

## మ్యాచ్‌లో నిమ్మకాయతో 'బ్లాక్ మ్యాజిక్'.. అసలేం జరిగిందో చెప్పేసిన 'మంత్రగాడు'

ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ - చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లో బ్లాక్ మ్యాజిక్ జరిగిందంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ తర్వాత సీఎస్కే పేరు మీద ఓ ఫేక్ పోస్ట్ రావడం, పెద్ద ఇష్యూనే జరిగింది. అయితే, ఆ వీడియో పోస్ట్ చేసిన సన్నీ టాక్స్ ఫేమ్ సతీష్ మాట్లాడుతూ మంత్రం, తంత్రం ఏమీ లేదని తాను ఏదో నార్మల్‌గా చేస్తే అది కలిసొచ్చిందని చెప్పుకొచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ - చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ తర్వాత ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఎక్స్‌లో కూడా చాలా మంది ఆ వీడియోను షేర్ చేశారు. ఇక మీడియా కూడా ఆ వీడియోకు తెగ హైప్ ఇచ్చింది. దాంతో ఆ వీడియోలో ఉన్న అతను ఓవర్ నైట్ పాపులర్ అయ్యాడు. ఇంతకీ ఏంటా వీడియో అనుకుంటున్నారా.. అదేనండీ నిమ్మకాయ మంత్రం వీడియో!
సన్నీ టాక్స్ ఫేమ్ సతీష్ చాలా మందికి తెలిసే ఉంటుంది. షార్ట్ వీడియోస్, యూట్యూబ్ సిరీస్‌లలో కూడా కనిపిస్తుంటాడు. హైదరాబాద్ వేదికగా సీఎస్కేతో జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు ఉప్పల్ స్టేడియానికి వచ్చాడు. సెలబ్రిటీలు, యూట్యూబర్లు తమ ఫేమ్ పెంచుకోవడానికి ఐపీఎల్ మ్యాచ్ వీడియోలను తమ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం



సర్వసాధారణమే. అలానే, సతీష్ ఓ నిమ్మకాయ తీసుకొచ్చి ఏదో కామెడీ చేయడానికి ట్రై చేశాడు. కానీ, అది వండర్ క్రియేట్ చేసింది. శివమ్ దూబే ఆడుతున్న సమయంలో నిమ్మకాయ తీసుకుని మంత్రిస్తున్నట్టుగా చేశాడు. అలా మంత్రం వేస్తున్నట్టుగా చేసి.. గ్రౌండ్‌లోకి చూసిన వెంటనే శివమ్ దూబే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో అప్పటి వరకు చెన్నై వైపు ఉన్న మొగ్గు కాస్తా హైదరాబాద్ వైపు మళ్లింది. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది.
వీడియో వైరల్ కావడంతో సతీష్ ఫేమ్ అయ్యాడు. మీడియా కూడా మైకులు పట్టుకుని అతని ముందు ప్రత్యక్షమైంది. అక్కడ తానేమీ మంత్రం తంత్రం లాంటివి వేయలేదని, ఏదో క్యాజువల్‌గా నిమ్మకాయ తీసుకుని వీడియో కోసం అలా చేశానని, కానీ వికెట్ పడిందంటూ సతీష్ క్లారిటీ ఇచ్చాడు.

## ముంబై ఇండియన్స్ అదిరిపోయే కమ్ బ్యాక్.. గుజరాత్ గడ్డపై గర్జించిన పాండ్య సేన



ఐపీఎల్ 2026లో వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిన ముంబై ఇండియన్స్ స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చింది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో భయపెట్టే పర్ఫార్మెన్స్ చేసింది. తిలక్ వర్మ వీరోచిత సెంచరీ చేయడంతో 199 పరుగులు చేసిన ముంబై ఇండియన్స్.. బుమ్రా, హార్దిక్, అశ్వనీ కుమార్‌తో సహా స్పిన్నర్లు కూడా రాణించడంతో గుజరాత్‌ను వంద పరుగులకే ఆలౌట్ చేసి భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐపీఎల్ గ్యాంగ్‌స్టర్ ముంబై ఇండియన్స్ అదిరిపోయే కమ్ బ్యాక్ ఇచ్చింది. వరుస ఓటములు వెక్కిరిస్తున్న వేళ.. విమర్శకుల నోళు మూస్తూ.. తనదైన స్టయిల్లో రాయల్ కమ్ బ్యాక్ ఇచ్చింది. తన సంప్రదాయానికి విరుద్ధంగా ఈ సీజన్ ఫస్ట్ మ్యాచ్‌లో గెలిచి ఆశ్చర్యపరిచిన ముంబై ఇండియన్స్ .. ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి డీలా పడింది. పంజాబ్‌తో ఓటమి తర్వాత ముంబై ఆటగాళ్లు నీరసించారు. ఆ జట్టులోని ప్రధాన బౌలింగ్ ఆయుధం బుమ్రానైతే ఒక్క వికెట్ కూడ తీయలేక.. ఎన్నడూ లేనంత అసహనంతో కనిపించాడు. అయితే గుజరాత్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఆట ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. మ్యాచ్ ఆరంభంలో గుజరాత్ బౌలర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ముంబై కొత్త ఓపెనర్ డానిష్ రెండో ఓవర్‌లోనే అవుటవ్వగా, పంజాబ్‌పై సెంచరీ చేసిన క్వింటన్ డికాక్ కూడా నాలుగో ఓవర్‌లో అవుటయ్యాడు. పవర్ ప్లే ఆఖరి ఓవర్‌లో సూర్యకుమార్ యాదవ్ క్లీన్ బౌల్డ్ కావడంతో 6 ఓవర్లలోపే మూడు కీలక వికెట్లు కోల్పోవడంతో ముంబై ఇండియన్స్ శిబిరంలో ఆందోళన కనిపించింది. చివరి 6 ఓవర్లలో విధ్వంసం..అయితే పరిస్థితిని చక్కదిద్దే బాధ్యతను నమన్ ధీర్ భుజానికెత్తుకున్నాడు. 32 బంతుల్లో 45 పరుగులు చేసిన నమన్ ధీర్ అవుటయ్యాక.. ముంబై ఇన్నింగ్స్ ఇంకాస్త నెమ్మదించింది. ఆ జట్టు ఓ మాదిరి స్కోరుకే పరిమితం అవుతుందని భావించారంతా. అయితే చివరి ఆరు ఓవర్లలో అసలైన విధ్వంసం అంటే తిలక్ వర్మ.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ‘జైలర్ 2’కి గుమ్మడికాయ కొట్టిన రజనీకాంత్.. రిలీజ్ డేట్ ఎక్కడ తలైవా

రజనీకాంత్, డైరెక్టర్ నెల్సన్ కలయికలో వస్తున్న ‘జైలర్ 2’ షూటింగ్ పూర్తయింది. చిత్ర బృందం సెట్స్‌లో కేక్ కట్ చేసి ఈ వేడుకను జరుపుకుంది. ఈ భారీ చిత్రంలో రమ్యకృష్ణ, ఎస్.జే. సూర్య వంటి ప్రముఖ నటులతో పాటు షారుక్ ఖాన్, విజయ్ సేతుపతి స్పెషల్ క్యామియోలు చేయనున్నట్లు సమాచారం. షూటింగ్ పూర్తి కావడంతో ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది.సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘జైలర్ 2’. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇది 2023లో వచ్చిన బ్లాక్ బస్టర్ ‘జైలర్’ మూవీకి సీక్వెల్. అనౌన్స్ మెంట్ వీడియోతోనే అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ తర్వాత సినిమా నుంచి ఎలాంటి అఫీషియల్ అప్డేట్ రాలేదు. కానీ ఎప్పటికప్పుడు షూటింగ్ కి సంబంధించిన వివరాలు బయటకు వస్తూనే ఉన్నాయి. తాజాగా మేకర్స్ కొత్త అప్డేట్ అందించారు.‘జైలర్ 2’



సినిమా షూటింగ్ కంప్లీట్ అయినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సెట్స్ లో టీమ్ అంతా కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో రజనీకాంత్, డైరెక్టర్ నెల్సన్ తో పాటుగా పలువురు నటీనటులు, టెక్నీషియన్స్ కనిపిస్తున్నారు. వారి ఉత్సాహం చూస్తుంటే, చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ జరిపినట్లు తెలుస్తోంది. ఇదంతా బాగానే ఉంది కానీ.. రిలీజ్ డేట్ ఎప్పుడు అనౌన్స్ చేస్తారని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

స్టార్ హీరోల సినిమాలన్నీ ఒక్కటొక్కటిగా విడుదల తేదీలు ప్రకటిస్తున్న నేపథ్యంలో, ‘జైలర్ 2’ సినిమాని కూడా మంచి సీజన్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అభిమానులు కోరుకుంటున్నారు. లాస్ట్ ఇయర్ ఇండిపెండెన్స్ డేకి ‘కూలీ’ మూవీని రిలీజ్ చేసిన రజనీకాంత్.. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీకి ‘జైలర్’ సీక్వెల్ ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు సెప్టెంబర్‌లో ఈ సినిమాని విడుదల చేసే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. షూటింగ్ పూర్తయింది కాబట్టి, త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించాలని అభిమానులు ఆశిస ్తున్నారు. మాఫియా నేపథ్యంలో యాక్షన్, ఫ్యామిలీ ఎలిమెంట్స్ తో డార్క్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ గా ‘జైలర్’ తెరకెక్కింది.

## ముంబయికి బన్నీ మకాం? క్లారిటీ ఇచ్చిన అల్లు అరవింద్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముంబయికి మకాం మారుస్తున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ‘రాకా’ అనే భారీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రధానంగా ముంబయిలో జరగనుండటంతో, చిత్రీకరణ సౌలభ్యం కోసం ఆయన తరచుగా అక్కడకు వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ ముంబయిలో ఓ ఖరీదైన ఇల్లు కొన్నారని, ఇకపై అక్కడే స్థిరపడతారని ఊహాగానాలు మొదలయ్యాయి అయితే ఈ వార్తలను అల్లు అరవింద్ పూర్తిగా కొట్టిపారేశారు. బన్నీ పిల్లలు ఇక్కడే చదువకుంటున్నారని, కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ హైదరాబాద్‌లోనే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అన్ని సౌకర్యాలు ఉన్న సొంత ఊరిని వదిలి ముంబయికి వెళ్లాల్సిన అవసరం



ఏముందని ఆయన ప్రశ్నించారు. ముంబయిలో ఇల్లు కొన్నారనేది కేవలం పుకారు మాత్రమేనని, షూటింగ్ సమయంలో బస చేయడానికి ఒక లగ్జరీ హౌస్‌ను అద్దెకు తీసుకున్న మాట నిజమేనని సినీ వర్గాల సమాచారం. మరోవైపు బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమాతో పాటు ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌పై కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ స్పష్టతతో అల్లు అర్జున్ ముంబయి షిఫ్టింగ్ వార్తలకు తెరపడింది.

## సన్నీతో ఇమ్రాన్ హష్మీ క్లాష్.. 19 ఏళ్ల క్రితం నాటి పగ తీర్చుకుంటాడా



ఈ ఏడాది ఇండిపెండెన్స్ డే వీకెండ్ బాక్సాఫీస్ భారీ యుద్ధానికి వేదిక కాబోతోంది. బాలీవుడ్ అగ్ర హీరోలు సన్నీ డియోల్, ఇమ్రాన్ హష్మీ తమ మోస్ట్ అవేటెడ్ చిత్రాలతో ముఖాముఖి తలపడబోతున్నారు. ఇమ్రాన్ హష్మీ కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన ‘ఆవారాపన్’కు సీక్వెల్‌గా వస్తున్న “ఆవారాపన్ 2” ఆగస్టు 14, 2026న విడుదల కానున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. దిశా పటానీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని నితిన్ కక్కర్ దర్శకత్వంలో విశేష్ భట్ నిర్మిస్తున్నారు. ఇదే సమయంలో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో సన్నీ డియోల్ నటిస్తున్న భారీ పీరియడ్ డ్రామా “లాహోర్ 1947” కూడా స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా థియేటర్లలోకి రానుంది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.

అయితే ఈ రెండు సినిమాలకు అంత హైప్ ఎందుకంటే.. సరిగ్గా 19 ఏళ్ల క్రితం 2007లో సన్నీ డియోల్ ‘అప్నే’, ఇమ్రాన్ హష్మీ ‘ఆవారాపన్’ చిత్రాలు ఒకే రోజు విడుదలై బాక్సాఫీస్ వద్ద పోటీ పడ్డాయి. ఇందులో ‘ఆవారాపన్’ బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా.. సన్నీ డియోల్ ‘అప్నే’ మాత్రం మంచి వసూళ్లను సాధించింది. అయితే ఇప్పుడు మళ్లీ అదే తరహా క్లాష్ పునరావృతం కావడం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ‘లాహోర్ 1947’ దేశభక్తి పూరిత యాక్షన్ డ్రామాగా వస్తుండగా, ‘ఆవారాపన్ 2’ ఇంటెన్స్ మ్యూజికల్ లవ్ స్టోరీగా అలరించబోతోంది. ఇండిపెండెన్స్ బాక్సాఫీస్ పోరులో విజేతగా ఎవరు నిలుస్తారో అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## యంగ్ టైగర్ ఫిల్మ్ పై ఖుష్ ఖబర్: రిలీజ్ డేట్ రివీల్: పండగ చేసుకోండిక




జూనియర్ ఎన్టీఆర్ నటిస్తోన్న తాజా సినిమా డ్రాగన్. ఇది వర్కింగ్ టైటిల్. కేజీఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్న మూవీ ఇది. యాక్షన్ డ్రామా ఎంటర్టైనర్ గా ఇది తెరకెక్కనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో నిమగ్నం అయ్యాడు యంగ్ టైగర్. ఈ సినిమా షెడ్యూల్ రద్దయిందన్న వదంతులను వ్యాపించాయి. అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. అది నిజం కాదని, షూటింగ్ కొనసాగుతోందని నిర్మాతలు తేల్చి చెప్పారు.దీన్ని నిజం చేస్తూ తాజాగా జూనియర్ ఎన్టీఆర్ వర్కవుట్స్ కు సంబంధించిన తాజా ఫొటో ఒకటి విడుదల అయింది. జిమ్ లో వర్కవుట్స్ చేస్తోన్న ఫొటో ఇది. ఈ ఉదయం ప్రొడక్షన్ యూనిట్ దీన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. కండలు తిరిగిన శరీరంతో కనిపించాడు జూనియర్. అతని వీపు మాత్రమే కనిపించేలా తీసిన ఫొటో ఇది. హెర్కులెస్ లా మెలికలు తిరిగిన కండలను ప్రదర్శిం చాడిందులో. వీ-టాపర్ ఫిజిక్ చూపించాడు.క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ లో జూనియర్ ఎన్టీఆర్ ఫొటోకు పోజులిచ్చాడు. భుజాలు దృఢమైన బైసెప్స్ డెఫినిషన్‌తో మెరిశాయి. ఓ మాంచి యాక్షన్ క్యారెక్టర్ కు తగ్గట్టుగా తనను తాను మలచుకుంటున్నాడు. డ్రాగన్ కు సమాంతరంగా దేవర 2 కూడా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమా షూటింగ్ కూడా త్వరలోనే మొదలవుతుంది. ఈ రెండు చిత్రాల గురించి మరిన్ని అప్‌డేట్‌లు రాబోయే రోజుల్లో వెలువడే అవకాశం ఉంది.ఈ ఫొటోకు సరితూగేలా ట్యాగ్ లైన్ పెట్టింది యూనిట్. చరిత్రలో నిలిచిపోవాలంటే మన దైనందిన జీవితంలో కూడా సంపూర్ణ నిశ్శబ్దం అవసరం. ఈ నిశ్శబ్దం అనేది ఓ భారీ మార్పునకు లేదా సంచలనానికి తెర తీస్తుంది. ఈ నిశ్శబ్దం గాఢత వెనుక మర్మం ఉందని అర్థం చేసుకోవచ్చు.

## అల్లు అర్జున్‌కు బిగ్ రిలీఫ్.. పర్సనాలిటీ రైట్స్‌పై ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. తన అనుమతి లేకుండా తన పేరు, ఫోటోలు, గొంతు మరియు ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్



తుషార్ రావు గెడెల ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. అల్లు అర్జున్ పేరు, గొంతు, సిగ్నేచర్ డైలాగ్స్ మరియు ఆయన శైలికి సంబంధించిన అంశాలు ఆయన వ్యక్తిగత ఆస్తి అని, వాటిపై ఆయనకు మాత్రమే పూర్తి ‘పర్సనాలిటీ రైట్స్’ ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. ముఖ్యంగా ప్రస్తుతం పెరుగుతున్న కృత్రిమ మేధ డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి ఆయన అనుమతి లేకుండా వీడియోలు, వాయిస్ నోట్స్ లేదా మరే ఇతర కంటెంట్ సృష్టించకూడదని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అంతేకాకుండా, ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో అల్లు అర్జున్ ఫోటోలతో కూడిన వస్తువులను విక్రయించడం లేదా ఆయన గుర్తింపును ప్రచారాలకు వాడుకోవడంపై మధ్యంతర స్టే విధించింది. సోషల్ మీడియాలో ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్న అసభ్యకరమైన మీమ్స్, మార్ఫింగ్ వీడియోలను గుర్తించి, వాటిని 72 గంటల్లోగా ఇంటర్నెట్ నుండి తొలగించాలని సంబంధిత సోషల్ మీడియా సంస్థలను ఆదేశించింది. కొన్ని మొబైల్ యాప్‌లు మరియు వెబ్‌సైట్లు అల్లు అర్జున్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆయన తరఫు న్యాయవాదులు వాదించగా, గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటుల విషయంలో ఇచ్చిన తీర్పులను కోర్టు ఈ సందర్భంగా ఉదహరించింది.

## ‘సూర్య బి పాజిటివ్’ టీజర్ లాంచ్.. వైవిధ్యమైన కథాంశంతో వస్తున్న సరికొత్త చిత్రం

కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన “సూర్య బి పాజిటివ్” చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలపంచుకున్న ఈ చిత్రంలో యానీ దయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో




అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. అవమానాలను సత్కారాలుగా మార్చు కుంటానని, తనను ఆదరించాలని కోరారు. అలాగే దర్శకుడు అమెరికాలో ఉంటూనే సినిమా కోసం రాత్రింబవళ్లు శ్రమించారని, నిర్మాత తనపై నమ్మకంతో భారీ వ్యయాన్ని భరించారని కృతజ్ఞతలు తెలిపారు.నటుడు రోహిత్ సత్యన్ మాట్లాడుతూ, 2017 నుంచి ఇండస్ట్రీలో ఉన్నా ఈ సినిమా వల్లే మొదటిసారి స్టేజ్ ఎక్కి మాట్లాడుతున్నానని, ఇందులో తన వయసుకు మించిన సవాలుతో కూడిన పాత్ర చేశానని చెప్పారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ దయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. అరుణ్ కుమార్ పర్వతనేని ఛాయాగ్రహణం, గ్యాని సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి.

## ‘ప్యారడైజ్’ కోసం రెండేళ్లు అంకితం.. కాయదు లోహర్ రిస్క్ సక్సెస్ అవుతుందా

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో “బాహుబలి” వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న “ప్యారడైజ్” సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ “ప్యారడైజ్” ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది.నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో



వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో “సైజ్ జీరో” కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. “ప్యారడైజ్” విడుదల దొరకనుంది.

## తెలుగులోకి మలయాళం బ్లాక్ బస్టర్.. ‘వాలా 2’ ట్రైలర్ చూశారా




మలయాళ చిత్ర పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన బ్లాక్ బస్టర్ మూవీ ‘వాలా 2’ ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్ర తెలుగు ట్రైలర్‌ను నేచురల్ స్టార్ నాని సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం నవ్వులే కాదు, యువత ఆలోచనలను ప్రతిబింబించే చిత్రమని అర్థమవుతోంది. చదువులో వెనుకబడి, ఇంట్లో తిట్లు తింటూ, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు కోసం పోరాడే నలుగురు సామాన్య కుర్రాళ్ల కథే ఈ ‘వాలా 2’. కామెడీ, ఎమోషన్స్ మరియు స్నేహం కలగలిసిన ఈ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మల యాళంలో ఈ చిత్రం ఇప్పటికే తిరగ రాసింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567